## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 60 ఆదివారం, సెప్టెంబరు 29, 2024 ఎడిటర్: పి. వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


## సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలి

భారతీయ కళా మహోత్సవ్ ప్రారంభోత్సవంలో రాష్ట్రపతి ముర్ము

పాల్గొన్న ఈశాన్య రాష్ట్రాల గవర్నర్లు, కళాకారులు

అక్టోబర్ 6 వరకు కొనసాగనున్న భారతీయ కళా మహోత్సవ్



హైదరాబాద్: దేశ సుసంపన్న సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవడం, ప్రోత్సహించడం అందరి సమష్టి బాధ్యతని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అన్నారు. ఈశాన్య రాష్ట్రాల సాంస్కృతిక వైవిధ్యం, సంగీతం, కళలు, సంప్రదాయ వస్త్రధారణను దేశ వారసత్వంగా అభివర్ణించారు. ఈశాన్య రాష్ట్రాల ప్రజల సంప్రదాయాలు, జాతుల గురించి దేశ ప్రజలందరికీ తెలియజేసేందుకే 'భారతీయ కళా మహోత్సవ్'ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భారతీయ కళా మహోత్సవ్ తొలి ఎడిషన్‌ను సికింద్రాబాద్‌లోని రాష్ట్రపతి నిలయంలో ద్రౌపదీ ముర్ము శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈశాన్య, దక్షిణాది ప్రాంతాల మధ్య వారధిగా

(మిగతా 2వ పేజీలో)



## ఫ్యామిలీ డిజిటల్ కార్డులో

# యజమానిగా మహిళే

ఈ అంశంపై అధికారులతో ప్రత్యేక భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

ఒకే కార్డులో రేషన్, ఆరోగ్యశ్రీ, ఇతర పథకాల వివరాలు

ప్రస్తుతం అందుబాటులోని సమాచారం ఆధారంగా కుటుంబాల నిర్ధారణ

వచ్చే నెల 3 నుంచి పైలట్ ప్రాజెక్టుగా క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టాలని నిర్దేశం

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డుల్లో మహిళలనే ఇంటి యజమానిగా గుర్తించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలను కార్డుల వెనుకభాగంలో ముద్రించాలని సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు (ఎఫ్‌డీసీ)లపై శనివారం సచివాలయంలో సీఎం రేవంత్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల అంశంపై ఈ నెల 25 నుంచి 27 వరకు రాజస్తాన్, హరియాణా, కర్ణాటక, మహారాష్ట్రలో పర్యటించిన అధికారుల బృందం... తమ అధ్యయనానికి సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చింది. కార్డుల రూపకల్పనలో ఆయా రాష్ట్రాలు సేకరించిన వివరాలు, కార్డులతో కలిగే ప్రయోజనాలు, లోపాలను సీఎంకు వివరించింది. ఈ సందర్భంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల రూపకల్పనపై అధికారులకు సీఎం పలు ఆదేశాలు, సూచనలు చేశారు. ప్రస్తుతమున్న రేషన్, ఆరోగ్యశ్రీ, వ్యవసాయ, ఇతర సంక్షేమ పథకాల్లోని సమాచారం ఆధారంగా

(మిగతా 2వ పేజీలో)

## బలవంతంగా ఖాళీ చేయించం.. ఒప్పించి పంపిస్తాం: రంగనాథ్

ఖాళీ చేయడం తప్పనిసరి.. 2 నెలల్లో పునరావాస ప్రక్రియ పూర్తి చేస్తాం

10,600 ఇళ్లను ఖాళీ చేయించి 23 ప్రాంతాలకు తరలిస్తాం

డబుల్ బెడ్రూం ఇళ్లతోపాటు కొత్తగా రూ.300 కోట్లతో ఇళ్లు నిర్మిస్తాం

'మూసీ ప్రాజెక్టు'పై పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ వెల్లడి

హైడ్రా అంటే బూచి కాదు భరోసా.. అనుమతులు లేని నిర్మాణాలనే కూల్చేస్తాం: రంగనాథ్



హైదరాబాద్: మూసీ నది రివర్ బెడ్‌తోపాటు బఫర్ జోన్‌లో 10,600 ఇళ్లు, నిర్మాణాలు ఉన్నట్టు గుర్తించామని.. ఆ ఇళ్లను ఖాళీ చేయించి కుటుంబాలను 23 ప్రాంతాలకు తరలిస్తామని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ తెలిపారు. రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులో భాగంగా గుర్తించిన ఇళ్లను ఖాళీ చేయడం తప్పనిసరి అంటూనే.. ఎవరినీ బలవంతంగా ఖాళీ చేయించబోమని, ఇళ్లు కూల్చబోమని

(మిగతా 2వ పేజీలో)



# లులూ..బ్యాక్ టు ఏపీ!

విశాఖలో మెగా మాల్, మల్టీప్లెక్స్, హైపర్ మార్కెట్

బెజవాడ, తిరుపతిలో మల్టీప్లెక్స్‌లకు ప్రణాళికలు

చంద్రబాబుతో లులూ చైర్మన్ యూసుఫ్ అలీ భేటీ

ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో భారీ పెట్టుబడులపై చర్చ

పూర్తి సహకారం ఉంటుందని చంద్రబాబు భరోసా

అమరావతి, సెప్టెంబరు 28 : దిగ్గజ పారిశ్రామిక సంస్థ లులూ గ్రూప్ ఇంటర్నేషనల్ మళ్లీ రాష్ట్రంలో భారీస్థాయిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. విశాఖపట్నంలో అతిభారీ షాపింగ్ మాల్ నిర్మాణానికి గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. అప్పట్లో రూ. 2,200 కోట్ల పెట్టుబడితో విశాఖలో నిర్మించతలపెట్టిన అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్, మెగా షాపింగ్ మాల్ వల్ల ఏడువేలమందికి ఉపాధి లభిస్తుందని నాటి ఒప్పందంలో పేర్కొన్నారు. దాంతో ఆ కంపెనీకి అప్పటి టీడీపీ ప్రభుత్వం 13.83 ఎకరాల స్థలాన్ని లీజుకు ఇచ్చింది. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం విశాఖలో లులూ సంస్థకు ఇచ్చిన భూముల లీజును రద్దు చేసేసింది. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఒప్పందాలు చేసుకున్న పారిశ్రామిక సంస్థల పట్ల వైసీపీ ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో)

## ఏపీలో అక్టోబరు 3 నుంచే దసరా సెలవులు

తొలుత అక్టోబరు 4 నుంచి సెలవులు ఇవ్వాలని భావించిన ఏపీ సర్కారు

తెలంగాణలో అక్టోబరు 3 నుంచే ఇస్తున్నారన్న టీచర్లు, తల్లిదండ్రులు

సానుకూలంగా స్పందించిన విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్



ఏపీలో దసరా సెలవులకు సంబంధించి ప్రభుత్వం విద్యార్థులకు తియ్యని కబురు చెప్పింది. రాష్ట్రంలో పాఠశాలలకు అక్టోబరు 3 నుంచే సెలవులు ప్రారంభమవుతాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. వాస్తవానికి రాష్ట్రంలో అక్టోబరు 4 నుంచి 13 వరకు సెలవులు ఇవ్వాలని ముందు నిర్ణయించారు. అయితే, తెలంగాణలో అక్టోబరు 3 నుంచే ఇస్తున్నారన్న విషయాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు మంత్రి నారా లోకేశ్ దృష్టికి


(మిగతా 2వ పేజీలో)

## శ్రీవారి లడ్డూ కల్తీపై దర్యాప్తు కోసం తిరుపతి చేరుకున్న సిట్ బృందం

గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ట త్రిపాఠి నేతృత్వంలో సిట్ ఏర్పాటు

నేడు తిరుపతి చేరుకున్న సిట్

తిరుపతిలోని పోలీస్ గెస్ట్ హౌస్ లో టీటీడీ అధికారులతో సమావేశం



## వెంకటరెడ్డిలాంటి తీగలే కాదు..ప్యాలెస్ లోని పెద్ద దొంకలూ కదలాలి

వేల కోట్లు దోచుకున్న ఘనాపాటి ఎవరో అందరికీ తెలుసు: షర్మిల





## అర్బన్ నక్సల్స్ గుప్పిట కాంగ్రెస్

వారిని బుజ్జగించడానికి ఏమైనా చేస్తుంది

జమ్మూ కశ్మీర్ ఎన్నికల సభల్లో మోదీ

# బలవంతంగా ఖాళీ చేయించం.. ఒప్పించి పంపిస్తాం: రంగనాథ్



చెప్పుకొచ్చారు. రెండు నెలల్లో తరలింపు ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఇక "జీహెచ్ఎంసీ, ఇతర స్థానిక సంస్థల నుంచి అనుమతి పొంది బఫర్‌జోన్లలో నిర్మించిన ఇళ్లను నేరుగా కూల్చివేయడం లేదని.. ఆ అనుమతులు రద్దు చేసిన తర్వాతే కూలుస్తున్నామని 'హైడ్రా' కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. శనివారం సచివాలయంలో దానకిశోర్, రంగనాథ్ కలసి మీడియాతో మాట్లాడారు.

### 2026 జూన్ నాటికి మూసీలో మంచినీరు: దానకిశోర్

మూసీ రివర్ ఫ్రంట్‌లో భాగంగా 2026 జూన్ నాటికి మూసీ నదిలో మంచినీరు ప్రవహించాలని సీఎం ఆదేశించారని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ చెప్పారు. "గోదా వరి నుంచి 5 టీఎంసీల నీటిని మూసీలోకి తరలిస్తాం. దీనికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ కోసం ఏజెన్సీలను పిలుస్తున్నాం. మూడు నెలల క్రితం మూసీ రివర్‌ఫ్రంట్ కార్పొరేషన్ అధికారులు మూసీ నది వెంట 55 కిలోమీటర్ల మేర సర్వే చేశారు. అందులో భాగంగా గుర్తించిన ఇళ్లకు వెళ్లి మార్కింగ్ చేసి, రిలోకేషన్ కోసం ఎంపిక చేసిన ప్రాంతాలకు పంపించే ప్రయత్నం చేస్తున్నాం. ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షల విలువ చేసే డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఇస్తున్నాం. కొత్తగా వెళ్లే ప్రాంతాల్లో అన్ని సౌకర్యాలతోపాటు ఉపాధి లభించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. ఇప్పటివరకు 974 ఇళ్లను సర్వే చేసి.. 576 ఇళ్లకు మార్కింగ్ చేశాం. వారిలో 470 కుటుంబాలు ఖాళీ చేసి వెళ్లేందుకు సంసిద్ధత వ్యక్తం చేశాయి. శుక్రవారం 50 మంది పునరావాస ప్రాంతాలకు తరలివెళ్లగా.. శనివారం 200 కుటుంబాల వరకు వెళ్లాయి. 2 నెలల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తాం. మూసీని ఖాళీ చేసేందుకు అక్కడి కుటుంబాలు సిద్ధంగా ఉన్నాయి.."అని దానకిశోర్ వెల్లడించారు. అయితే కొన్ని సమస్యలు ఉన్నాయని.. వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళతామని చెప్పారు. మూసీ రివర్‌బెడ్‌లో నివసిస్తున్న ఇంటి యజమానులతోపాటు కిరాయిదారులకు పునరావాసం, ఉమ్మడి కుటుంబం కాకుండా వారి వారసులకు ఇళ్లు కేటాయించే అంశం కూడా పరిశీలనకు వచ్చిందని తెలిపారు. అయితే ప్రస్తుతం ఓనర్లకు మాత్రమే ఇళ్లు కేటాయిస్తున్నామని వివరించారు. మూసీలో నిర్మించిన ఎంజీబీఎస్ బస్‌స్టేషన్, మెట్రో రైల్వేస్టేషన్ అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు.

### అనుమతులు రద్దయ్యాకే ఇళ్లు కూల్చేశాం: రంగనాథ్

జీహెచ్ఎంసీ, ఇతర పట్టణ స్థానిక సంస్థలు అనుమతులు ఇచ్చిన ఇళ్లను తాము కూల్చలేదని 'హైడ్రా'కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. బఫర్‌జోన్లలో నిర్మాణాలకు ఇచ్చిన అనుమతులను మున్సిపాలిటీలు రద్దు చేసిన తరువాతే కూల్చివేశామని చెప్పారు. ఇప్పటివరకు కూల్చినవన్నీ అనుమతులు లేని నిర్మాణాలు, లేదా అనుమతులు రద్దయిన నిర్మాణాలేనని తెలిపారు.

"బుచ్చమ్మ అనే మహిళ ఆత్మహత్యకు హైడ్రాకు సంబంధం లేదు. హైడ్రా బూచి కాదు. భరోసా. హైడ్రా సైలెంట్‌గా లేదు. తన పని తాను చేస్తుంది. ధనవంతుల ఇళ్లు, ఫామ్‌హౌస్‌లు, కట్టడాల జోలికి వెళ్లడం లేదనేది వాస్తవం కాదు. వారి ఆక్రమణల కూల్చివేతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నాం. జన్వాడ ఫామ్‌హౌస్ 111 జీవో పరిధిలో ఉంది. 111 జీవో హైడ్రా పరిధిలోకి రాదు. ఒవైసీ, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన కాలేజీలపై వచ్చిన ఫిర్యాదుల విషయంలో.. విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోతారనే చర్యలు తీసుకోలేదు. ఓఆర్ఆర్ లోపల 565 చెరువులను గుర్తించాం. ఇందులో 136 చెరువుల బఫర్ జోన్లు, ఎఫ్‌టీఎల్ పరిధిని గుర్తించాం. మిగతావి కూడా గుర్తించాక అన్ని వివరాలు వెబ్‌సైట్లో పెడతాం.."అని రంగనాథ్ తెలిపారు.

# లులూ..బ్యాక్ టు ఏపీ!



విధ్వంసకర, కక్షపూరిత విధానాలకు పాల్పడటంతో అనేక పారిశ్రామిక సంస్థలు పొరుగు రాష్ట్రాలకు పారిపోయాయి. లులూ సంస్థ కూడా ఒప్పందాలను రద్దు చేసుకుని రాష్ట్రం నుంచి వెనక్కి వెళ్లిపోయింది. ఇటీవల సాధారణ ఎన్నికల్లో టీడీపీ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రి చంద్రబాబు మళ్లీ రాష్ట్రంలో పరిశ్రమలను ఆకర్షించేందుకు అహర్నిశలు కృషి చేస్తుండటంతో లులూ గ్రూప్ ఇంటర్నేషనల్ సంస్థ మళ్లీ రాష్ట్రంలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. విశాఖపట్నంలో ఇంతకుముందు టీడీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిపాదించిన మెగా షాపింగ్ మాల్‌తోపాటు మల్టీప్లెక్స్, హైపర్ మార్కెట్‌ల ఏర్పాటు, విజయవాడ, తిరుపతి నగరాల్లో మల్టీప్లెక్స్‌ల నిర్మాణం, మరోవైపు ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోనూ పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. వీటిపై చర్చించేందుకు లులూ గ్రూప్ చైర్మన్ యూసుఫ్ అలీ శనివారం తమ బృందంతో కలిసి అమరావతికి వచ్చి ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. ఉండవల్లి నివాసంలో మధ్యాహ్నం దాదాపు రెండు గంటల పాటు లులూ గ్రూప్ బృందంతో చంద్రబాబు సుదీర్ఘంగా చర్చలు జరిపారు. లులూ గ్రూప్ ప్రతిపాదించిన ప్రాజెక్టులు, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టనున్న పెట్టుబడులపై సీఎం చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడులను ప్రోత్సహించడానికి తమ ప్రభుత్వం తీసుకువస్తున్న అత్యుత్తమ నూతన పారిశ్రామిక పాలసీల గురించి సీఎం వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెసతోపాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెసకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుందని చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేవారికి ప్రభుత్వం తరపున పూర్తి మద్దతు, సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వం దెబ్బకు భయపడి పారిపోయిన లులూ గ్రూపు తిరిగి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. చైర్మన్ యూసుఫ్ అలీతోపాటు వచ్చిన ప్రతినిధులను చంద్రబాబు సత్కరించారు. లులూ వంటి సంస్థల రాకతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే అంశంపై పారిశ్రామికవేత్తల్లో చర్చ జరుగుతుందని, ఇది రాష్ట్రానికి ప్రయోజనకరమని చంద్రబాబు అన్నారు. అనంతరం లులూ ప్రతినిధి బృందంతో చర్చల సారాంశాన్ని చంద్రబాబు ఎక్స్ వేదికగా వివరించారు. 'లులూ గ్రూప్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినందుకు సంతోషిస్తున్నాను. ఆ సంస్థ చైర్మన్ యూసుఫ్ అలీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అష్రఫ్ అలీ, ఇతర ప్రతిని?ధి బృందంతో ప్రొడక్టివ్ మీటింగ్ జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులతోపాటు వైజాగ్‌లో మాల్, మల్టీప్లెక్స్, హైపర్ మార్కెట్, విజయవాడ, తిరుపతిల్లో మల్టీప్లెక్స్‌ల నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలపై చర్చించాం. లులూకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం, మద్దతు అందిస్తుంది" అని చంద్రబాబు ట్వీట్ చేశారు.


## బాస్మతీయేతర బియ్యం ఎగుమతులపై నిషేధం ఎత్తివేత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 28: బాస్మతీయేతర తెల్ల బియ్యం ఎగుమతులపై అమల్లో ఉన్న నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. అయితే టన్నుకు 490 డాలర్ల కనీస ఎగుమతి ధర (ఎంఈపీ)ను శనివారం విధించింది. అలాగే ఈ బియ్యంను ఎగుమతి సుంకం నుంచి మినహాయించింది. దేశీయంగా బియ్యం సరఫరాను పెంచడానికే కాకుండా ధరలను నియంత్రించే ఉద్దేశంతో గత ఏడాది జూలైలో బాస్మతీయేతర తెల్ల బియ్యంపై కేంద్రం నిషేధం విధించింది. తాజాగా బాస్మతీయేతర బియ్యం ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తివేయడంతోపాటు కనీస ఎగుమతి ధరను విధిస్తూ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫటీ) నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశంలోని గోదాముల్లో బియ్యం నిల్వలు పెరగడం, రిటైల్ ధరలు నియంత్రణలోనే ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుంది. మరోవైపు పారాబాయిల్డ్ బియ్యంపై ఎగుమతి సుంకాన్ని 20 శాతం నుంచి 10 శాతానికి కేంద్రం తగ్గించింది. బ్రౌన్ రౌస్‌పై ఎగుమతి సుంకాన్ని 10శాతానికి తగ్గిస్తున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని రెవెన్యూ విభాగం ఓ నోటిఫికేషన్‌లో పేర్కొంది.




మన గ్రామ మాజీ సర్పంచ్ ఎంపీటీసీ గౌరవనీయులు
ఆడెపు బిక్షపతి గారు పరామవధించారు
అని తెల్పుటకు చింతిస్తున్నాను వారి పవిత్ర ఆత్మకు
శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి
కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

అలాగే గ్రామ నలుమూలల అందరికి ఇతను
సూపరిచితులు కావున అందరు రేపు 2గంటలకు
ఇటిక్యాలలో వారి అంతిమ యాత్ర ఉంటుంది కావున
పాల్గొనాలని కోరుకుంటున్నాను

## అర్బన్ నక్సల్స్ గుప్పిట కాంగ్రెస్

### వారిని బుజ్జగించడానికి ఏమైనా చేస్తుంది

### జమ్మూ కశ్మీర్ ఎన్నికల సభల్లో మోదీ

జమ్మూ, సెప్టెంబరు 28 : అర్బన్ నక్సల్స్ గుప్పిట్లో కాంగ్రెస్ పార్టీ ఉన్నదని, వారిని బుజ్జగించడానికి ఆ పార్టీ ఏమైనా చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విమర్శించారు. కశ్మీర్‌లో జవాన్ల త్యాగాల గురించి కాంగ్రెసకు తెలియదని దుయ్యబట్టారు. "ఇది కొత్త భారతం. ఇంట్లోకి చొరబడి మరీ హతమారుస్తుంది" అంటూ 2016లో సరిగ్గా ఇదే రోజు (సెప్టెంబరు 28) పాకిస్థాన్‌పై జరిగిన మిలిటరీ సర్జికల్ స్ట్రైక్స్‌ను ఆయన గుర్తుచేశారు. జమ్మూకశ్మీరుకు రాష్ట్ర హోదా తొలగించి కేంద్రపాలిత ప్రాంతంగా మార్చడం అనేది కొద్ది కాలానికి మాత్రమే తీసుకున్న నిర్ణయమని మోదీ వివరించారు. జమ్మూకశ్మీర్‌లో మూడో విడత ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో శనివారం ప్రధాని మోదీ పర్యటించారు. జమ్మూ నడిబొడ్డున ఉన్న ఎమ్ఏఎమ్ స్టేడియంలో జరిగిన బీజేపీ ప్రచార సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్- ఎన్‌సీ కూటమి, పీడీపీ పార్టీలపై విరుచుకుపడ్డారు. కశ్మీర్ ప్రజలకు ఆ మూడు పార్టీలు అన్యాయం చేశాయన్నారు. అవి తమ కుటుంబాలకు మేలు చేసుకున్నాయేగానీ, అంతులేని బాధల్లో ఉన్న కశ్మీరీలను ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. లోపాయికారీ కాంగ్రెస్ రాజకీయాలు, నిర్లక్ష్యమే కశ్మీరీలకు శాపాలుగా మారాయన్నారు. "పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా జరిగిన మిలిటరీ సర్జికల్ స్ట్రైక్స్ విశ్వసనీయతను ప్రశ్నించే కాంగ్రెస్ ద్రోహాన్ని మరవగలమా? ఓటుబ్యాంకు కోసం విదేశీ చొరబాటుదారులకు కాంగ్రెస్ స్వాగతం పలుకుతోంది. సొంత ప్రజలను మాత్రం అవమానిస్తోంది" అని దుయ్యబట్టారు. జమ్మూకశ్మీర్‌కు త్వరలోనే రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని మోదీ అన్నారు. బీజేపీకి మాత్రమే ఆ శక్తి ఉన్నదని స్పష్టం చేశారు. "తమను గెలిపిస్తే పాత వ్యవస్థను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్-ఎన్‌సీ, పీడీపీ చెబుతున్నాయి. బీజేపీకి అధికారం కట్టబెడితే మహిళా సాధికారికత కోసం పాటుపడతామని వివరించారు. "స్వయం సహాయక గ్రూపులను ఏర్పాటుచేసి అక్కచెల్లెమ్మలను ధనవంతులను చేస్తాం. తగిన శిక్షణ ఇప్పించి డ్రోన్లను వారికి ఇప్పిస్తాం" అని తెలిపారు.

## సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలి

ఈ ఉత్సవం నిలుస్తుందన్నారు. కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెఖావత్ మాట్లాడుతూ దేశంలోని విభిన్న సంస్కృతుల ప్రదర్శన దేశ ఐక్యతను చాటుతుందన్నారు. మంత్రి సీతక్క తెలంగాణ ప్రభుత్వం తరఫున రాష్ట్రపతిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్, అరుణాచల్ ప్రదేశ్ గవర్నర్ లెఫ్టినెంట్ జనరల్ కె. త్రివిక్రమ్ పట్నాయక్, మణిపూర్, అస్సాం గవర్నర్ లక్ష్మణ్ ప్రసాద్ ఆచార్య, త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి, మేఘాలయ గవర్నర్ సీ.హెచ్. విజయశంకర్, సిక్కిం గవర్నర్ ఓం ప్రకాశ్ మాథుర్, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఆయా రాష్ట్రా ల కళాకారులు, అధికారులు పాల్గొ న్నారు. ఈ ఉత్సవంలో ఈశాన్య రాష్ట్రాల సాంస్కృతిక వారసత్వాన్ని ప్రదర్శించనున్నారు. అక్టోబర్ 6 వరకు ఉదయం 10 నుంచి రాత్రి 8 గంటల మధ్య సందర్శకులను అనుమతి https://visit.rasht rapatibhavan.gov.in ద్వారా స్లాట్‌లను బుక్ చేసుకోవచ్చు. ముగిసిన రాష్ట్రపతి రాష్ట్ర పర్యటన: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మ ఒక రోజు రాష్ట్ర పర్యటన ముగిసింది. శనివారం మధ్యాహ్నం హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతికి బేగంపేట విమానాశ్రయంలో గవర్నర్ జిష్ణు దేవ్‌వర్మ, సీఎం రేవంత్, మంత్రులు పొన్నం, సీత క్క, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేంద్ర, సీపీ సీవీ ఆనంద్ స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్రపతి శామీర్‌పేటలోని నల్సార్ లా వర్సిటీ స్నాతకోత్సవంలో పాల్గొన్నారు. ఆ తరువాత బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో 'కళామహోత్సవ్'ను ప్రారంభించారు. రాత్రి తిరిగి ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు.

## ఫ్యామిలీ డిజిటల్ కార్డులో యజమానిగా మహిళే

కుటుంబాలను నిర్ధారించాలన్నారు. ఇతర రాష్ట్రాల కార్డు ల రూపకల్పన, జారీలో ఉన్న మేలైన అంశాలను స్వీకరించాలని, లోపాలను పరిష్కరించాలని ఆదేశించారు. బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డుల వంటి సమాచారం సేకరించాల్సిన పనిలేదని స్పష్టం చేశారు. ఎఫ్‌డీసీ కోసం సమాచార సేకరణ, వాటిల్లో ఏయే అంశాలు పొందుపరచడంతోపాటు మార్పుచేర్పుల వివరాలను నివేదిక రూపంలో ఆదివారం సాయంత్రంలోగా మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, దామోదరతో కూడిన మంత్రివర్గ ఉప సంఘానికి అందించాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. మంత్రివర్గ ఉప సంఘం సూచనల మేరకు అందు లో జత చేయాల్సిన లేదా తొలగించాల్సిన అంశాల సమగ్ర జాబితా రూపొందించాలని సూచించారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి రెండేసి ప్రాంతాలను (ఒక గ్రామీణ, ఒక పట్టణ) పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకొని వచ్చే నెల 3 నుంచి కుటుంబాల నిర్ధారణ చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, దామోదర్, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సీఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి పాల్గొన్నారు.

## ఏపీలో అక్టోబరు 3 నుంచే దసరా సెలవులు

తీసుకెళ్లారు. వారి విజ్ఞప్తుల పట్ల సానుకూలంగా స్పందించిన లోకేశ్... అక్టోబరు 3 నుంచే దసరా సెలవుల ప్రతిపాదనకు పచ్చజెండా ఊపారు. తద్వారా ఏపీలో విద్యార్థులకు 12 రోజులు సెలవులు లభించనున్నాయి. అక్టోబరు 2న గాంధీ జయంతి కాగా... ఆ రోజుతో కూడా కలుపుకుంటే అక్టోబరు 13 వరకు మొత్తం 12 రోజులు సెలవులు వస్తాయి. విద్యాశాఖపై సమీక్ష సందర్భంగా మంత్రి నారా లోకేశ్ దసరా సెలవులపై నిర్ణయం తీసుకున్నారు.



### శ్రీవారి లడ్డూ కల్తీపై దర్యాప్తు కోసం

## తిరుపతి చేరుకున్న సిట్ బృందం

తిరుమల లడ్డూ తయారీకి వాడే నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందన్న ఆరోపణల నేపథ్యంలో, నిగ్గు తేల్చేందుకు ఏపీ ప్రభుత్వం సిట్ ను నియమించిన సంగతి తెలిసిందే. గుంటూరు రేంజి ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి నేతృత్వంలోని సిట్ బృందం నేడు తిరుపతి చేరుకుంది. తిరుపతి పోలీస్ గెస్ట్ హౌస్ లో సిట్, టీటీడీ అధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశం దాదాపు రెండున్నర గంటల పాటు సాగింది. కాగా, లడ్డూ కల్తీపై దర్యాప్తు చేసేందుకు సిట్ బృందం మూడ్రోజుల పాటు తిరుపతిలోనే ఉండనుంది. కల్తీ నెయ్యి వాడకం వెనుక ఎవరున్నారన్న కోణంలో సిట్ దర్యాప్తు సాగనుంది. తిరుపతి వచ్చిన సిట్ బృందంలో ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠితో పాటు తిరుపతి ఏఎస్పీ వెంకట్రావు, ఇద్దరు డీఎస్పీలు, ముగ్గురు సీఐలు ఉన్నారు.

## వెంకటరెడ్డిలాంటి తీగలే కాదు.. ప్యాలెస్‌లోని పెద్ద డొంకలూ కదలాలి

### వేల కోట్లు దోచుకున్న ఘనాపాఠి ఎవరో అందరికీ తెలుసు: షర్మిల



అమరావతి, సెప్టెంబరు 28 : 'వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన గనుల దోపిడీలో వెంకటరెడ్డిలాంటి తీగలే కాదు... పెద్ద డొంకలూ కదలాలి. ఆ పెద్ద డొంక ఏ ప్యాలెసలో ఉన్నా విచారణ జరపాలి' అని పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. శనివారం ఆమె ఎక్స్ వేదికగా స్పందించారు. 'గనుల శాఖలో రూ.2,566 కోట్ల మేర ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టిన ఘనుడు వెంకటరెడ్డి అయితే... తెర వెనుక ఉండి సర్వం తానై రూ.వేల కోట్లు కాజేసిన ఆ ఘనాపాటి ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఐదేళ్లుగా రాష్ట్రంలో అడ్డగోలుగా సహజ సంపదను దోచుకు తిన్నారు. అస్మదీయ కంపెనీలకు మైనింగ్ కాంట్రాక్టులు ఇచ్చారు. టెండర్లు, ఒప్పందాలు, ఏపీఎండీసీ నిబంధనలన్నీ బేఖాతరు చేసి అనుకున్న కంపెనీలకు టెండర్లను కనిపెట్టారు. ఎన్‌జీటీ నిబంధనలనూ తుంగలో తొక్కారు. రాష్ట్ర ఖజానాకు రావాల్సిన నిధులను సొంత ఖజానాకు తరలించారు. గత ప్రభుత్వంలో మైనింగ్ కుంభకోణంపై ఏసీబీతో పాటు సమగ్ర విచారణ జరిపించాలి. పెద్ద తిమింగలాన్ని పట్టుకునేలా దర్యాప్తు జరగాలని డిమాండ్ చేస్తున్నాం. సహజ వనరుల దోపిడీపై సీబీఐ విచారణ కోరండి' అని షర్మిల విజ్ఞప్తి చేశారు. తన సందేశాన్ని సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ట్యాగ్ చేశారు.

# తొమ్మిది నెలలు కని మోసి పెంచిన తల్లే బరువైంది

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి తొమ్మిది నెలలు మోసి, కని, కంటికి రెప్పలా పెంచిన కన్నతల్లే ఆ బిడ్డలకు భారమైంది. మొదట్లో కొడుకులందరూ వంతుల వారిగా పోషించాలని అనుకున్నారు. పెద్ద కుమారుడు 4 నెలలుగా పోషిస్తున్నా రెండో కుమారుడు తీసుకెళ్లడం లేదని, పెద్ద కుమారుడు ఇంట్లో నుంచి వెళ్లగొట్టాడు. దీంతో చేసేదేం లేక చిన్న నాటి నుంచి పోలియోతో బాధపడుతున్న ఆ తల్లి స్టాండ్ సహాయంతో ఠాణా మెట్లు ఎక్కింది. న్యాయం చేయండంటూ పోలీసులను వేడుకుంది. హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామానికి చెందిన నగునూరు సరోజన(70)కు ముగ్గురు కొడుకులు, ఒక కూతురు. నలుగురిని పెంచి పెద్ద చేసి, పెళ్లిళ్లు చేసింది. ఉన్న రెండెకరాల 12 గంటల భూమిని, ఉన్న కొద్దిపాటి ఆస్తిని కొడుకులకు పంచి తన బాధ్యతను నెరవేర్చుకుంది. భర్త కొమురయ్య కొద్ది రోజుల క్రితం మృతి చెందాడు. చిన్న కుమారుడు లింగయ్య కూడా అనారోగ్యంతో మరణించాడు. ఇలాంటి టైంలో వయోభారంతో ఉన్న వికలాంగురాలైన ఆ తల్లిని కంటికి రెప్పల చూసుకోవలసిన కొడుకులు పేగుబంధం భారంగా భావించారు. అమ్మకు ఏ లోటు రాకుండా చూసుకోవాల్సింది పోయి భూమి తగాదాతో రెండో కుమారుడు ఆమెని పోషించడానికి నిరాకరించాడు. ఒక కుమారుడు మరణిస్తే పెద్ద కుమారుడు కొన్ని రోజులు పోషించి వెల్లగొడితే, రెండవ కుమారుడు పట్టించుకోవడం మానేశాడు. దీంతో ఇద్దరు అమ్మను దూరం పెట్టారు. కొడుకులతో విసిగిపోయిన ఆ తల్లి పోలీసులను ఆశ్రయించింది. సీఐ తిరుమల గౌడ్ కుమారులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. అయితే 4 నెలలుగా తానే తల్లిని పోషిస్తున్నానని, వంతుల ప్రకారం 2 నెలలు దాటిన తరువాత రెండో కుమారుడు సంపత్ తల్లిని తీసుకెల్లాలని పెద్ద కుమారుడు రాజేందర్ తెలిపాడు. దీంతో సంపత్‌ను తల్లిని తీసుకెళ్లి పోషించాలని, ఇద్దరూ తల్లిని సక్రమంగా చూసుకోవాలని, ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కౌన్సిలింగ్ నిర్వహించచడంతో ఒప్పుకున్నాడు. అయినప్పటికీ ఇంటికి వెళ్ళిన తర్వాత మళ్లీ తల్లిని రెండో కుమారుడు తీసుకెళ్లలేదని పెద్ద కుమారుడు రాజేందర్ వాపోయాడు. సీనియర్ సిటిజన్ యాక్ట్ అమలు చేయాలి కన్నవారి పట్ల కనికరం లేకుండా ప్రవర్తించే కొడుకులపై సీనియర్ సిటిజన్ యాక్ట్ కింద చర్యలు తీసుకోవాలని సీనియర్ సిటిజన్స్ కోరుతున్నారు. కన్నవారిని ఆదరించకుంటే సీనియర్ సిటిజన్ ఆక్ట్ అమలు చేసేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



తల్లిదండ్రులు సంపాదించిన ఆస్తులను రిజిస్టర్ చేసుకున్న కొడుకులపై రద్దుచేసి తల్లిదండ్రులకే బదిలాయించాలని వారు పేర్కొంటున్నారు. తల్లిదండ్రుల పోషణ విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు విజ్ఞప్తి చేస్తున్నారు. కథ సుఖాంతం పెద్ద కొడుకు కొన్ని నెలలు పోషించగా భూ తగాదాల నేపథ్యంలో రెండో కొడుకు తల్లిని పట్టించుకోలేదు.దీంతో విసిగిపోయిన వృద్ధురాలు పోలీసులను ఆశ్రయించింది. హుజురాబాద్ సిఐ తిరుమల గౌడ్ వారిద్దరిని పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చారు.. కౌన్సిలింగ్ తర్వాత పోలీసులు ఇద్దరు తల్లిని సక్రమంగా చూసుకోవాలని లేకుంటే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని చెప్పి పోలీసులు ఆదేశించారు.దీంతో తల్లి పోషణకు ఇద్దరు ఒప్పుకున్నారు.ఇంటికి వెళ్లిన తర్వాత రెండో కుమారుడు తల్లిని తీసుకెళ్లలేదని పెద్దకొడుకు ఆరోపించారు.. ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ కాగా దీంతో కన్నతల్లిని పట్టించుకోరా అని నలుగురు సరోజన కుమారులపై మండిపడ్డారు.సంపత్ తన అన్న ఇంటి వద్ద ఉన్న అమ్మను తన ఇంటికి తీసుకొచ్చాడు కథ సుఖాంతం అయింది

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై, స్థానిక సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తాం

### ఏ ఐ ఎఫ్ బి బండారి శేఖర్

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం షోయబ్ హాల్లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో జాతీయ కార్యదర్శి శివ శంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కోమటిరెడ్డి తెజీదీప్ రెడ్డీ, రాష్ట్ర కార్యదర్శులు, ఉపాధ్యక్షులు వివిధ జిల్లా కార్యదర్శులు, ముఖ్యమైన కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కౌన్సిల్ సమావేశంలో కరీంనగర్ నుండి బండారి శేఖర్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై, స్థానిక సమస్యలపై కరీంనగర్ లో పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేసారు. జిల్లా స్థాయిలో జరిగిన అన్ని రకాల కార్యక్రమాలు కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ముఖ్యంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ, చేసిన కార్యక్రమాలు , భవిష్యత్తు లో చేయబోయో కార్యక్రమాలు చెప్పడం జరిగింది. ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల పెండింగ్ జీతలపై చేసిన పోరాటాలు,భూ సమస్యలపై చేసిన ఉద్యమాలు, చెరువు, కుంట శిఖం లపై చేసిన పోరాటాలు అన్ని అంశాలు పార్టీ రాష్ట్ర కౌన్సిల్ లో చెప్పి చర్చ చేయడం జరిగింది. కరీంనగర్ లో భవిష్యత్తు లో కాంగ్రెస్




ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీ లపై , ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలపై ఎక్కడికి అక్కడపోరాటాలు చేస్తామని , భూ సమస్యలపై ఉద్యమాలు చేస్తామని తెలియజేయడం కార్యక్రమంలో కరీంనగర్ నుండి పాల్గొన్నవారిలో నాయకులు సత్యారావు, అజిత్, ప్రశాంత్ కుమార్, విజయ్ కుమార్, బద్రి నేత, రాజశేఖర్ గౌడ్, సూర్యకిరణ్, ప్రవీణ్ పాల్గొన్నారు

# ఘనంగా భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు



జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ కేంద్రంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్ మాట్లాడుతూ.. భగత్ సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటీష్ ముష్కరులను ఎదిరించి పోరాడి దేశానికి స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడడాని పేర్కొన్నారు. భగత్ సింగ్ జయంతి, వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని భగత్ సింగ్ కి భారతరత్న అవార్డు ఇవ్వాలని ట్యాంక్ బండ్ పై భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని భగత్ సింగ్ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని కోరారు. హుజురాబాద్ నియోజకవర్గంలో భగత్ సింగ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. నేటి విద్యార్థి లోకం భగత్ సింగ్ ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి రాపెల్లి రోహిత్, రాహుల్, మణిదీప్, రాఘవ, అనిల్, శ్రీకాంత్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా కేంద్రం లో

కరీంనగర్ జిల్లా కేంద్రం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడులి రామారపు వెంకటేష్‌లి ఆధ్వర్యంలో భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించడం జరిగింది.. అదేవిధంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేసి రక్త దానం చేశారు. నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, కృష్ణ, రాహుల్ రాజేష్ అజేయ్ సతిష్ శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

హుజురాబాద్: అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా కన్వింగ్ కమిటీ ఆధ్వర్యంలో హుజురాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో షహీద్ కామ్రేడ్ భగత్‌సింగ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కన్వినర్ లంకదాసరి కళ్యాణ్ ముఖ్యతిథిగా పాల్గొని భగత్ సింగ్ ఫోటో కి పూల దండ వేసి నివాళి అర్పించారు .ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ లంకదాసరి కళ్యాణ్ మాట్లాడుతూ మహనీయుల త్యాగాల వల్లే దేశం స్వాతంత్రాన్ని అనుభవిస్తోందన్నారు. భగత్ సింగ్ వంటి దేశభక్తులు మరియు అమరవీరులు,స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు యువత కట్టుబడి ఉండాలని, కామ్రేడ్ భగత్‌సింగ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని, కామ్రేడ్ భగత్‌సింగ్ కలల దేశమే మన ధ్యేయమని యువతకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వింగ్ కమిటీ సభ్యులు లింగంపల్లి అన్వేష్ , రణదీర్ నరేష్ శ్రీనివాస్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.విప్లవ





వీరుడు భగత్ సింగ్ జయంతి వేడుక ఏఐఎస్ఎఫ్, ఏ ఐ వై ఎఫ్ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో మాదరాపు రత్నాకర్ గౌడ్ లద్దునూరి విష్ణు ఆధ్వర్యంలో

## జమ్మికుంట

బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి భారత స్వాతంత్ర సంగ్రామంలో యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ అని విద్యార్థి యువజన సంఘాల నాయకులు స్థానిక సాయిరాం డిగ్రీ కళాశాల పరిధిలో భగత్ సింగ్ 117వ జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర ఆకాంక్షను నిలువెల్లా నింపుకొని ఉద్యమం తరంగంగా ఆంగ్లేయులపై .ఎగసిపడి యువతను స్వాతంత్ర ఉద్యమంలో భాగస్వామ్యులు చేసిన వీరుడు భగత్ సింగ్ అని వారన్నారు .పన్నెండేళ్ళ కే భారత జాతి విముక్తి కోసం ఉద్యమం ప్రయాణాన్ని అవ్వ పోసుకొని ని 14 ఏళ్లకే భారత స్వతంత్ర సంగ్రామం లోకి అడుగులేసి 23 ఏళ్లకే ఉరితాళ్లు ముద్దాడిన వేగుచుక్క వారన్నారు. ధైర్యానికి దేశ భక్తికి ప్రతీకగా వీరత్వానికి మారుపేరుగా నవతరానికి భగత్ సింగ్ ఒక స్ఫూర్తిగా నిలిచాడని వారన్నారు.జూలియన్ వాలాబాగ్ దారుణాలు చూసి రగిలిపోయి సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకులపై ఉద్యమాన్ని మహా ఉద్యమంలో సాగించాడు సహాయక నిరాకరణ ఉద్యమంలో పాల్గొని 1926లో నవజీవన్ భారత్ సభ అనే మిలిటెంట్ సంఘాన్ని ఏర్పాటు చేసి యువత ను ప్రోత్సహించాడు హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ ఆర్మీ అనే సంస్థను స్థాపించి స్వాతంత్ర పోరాటాన్ని కొనసాగించాడు అని అన్నారు .నేటి యువత ఆయన స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మోరి నితీష్ ,పాషా రాజు, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ సదస్సులో పాల్గొన్న రాచర్ల శ్రీనివాస్ ను అభినందించిన ఉపాధ్యాయులు

జనసముద్రం న్యూస్:(సెప్టెంబర్ 28) జయశంకర్ భూపాలపల్లి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లక్నోలో జరిగిన ఏ.ఐ.ఎఫ్ టి.ఓ (అఖిలభారత ఉపాధ్యాయ సంఘాల సమైక్య ) జాతీయ సదస్సులో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొన్న ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి పి.ఆర్. టి.యు తెలంగాణ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రాచర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో ఉపాధ్యాయ విద్యారంగా సమస్యలపై దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రతినిధులతో జరిగే చర్చ వేదికల్లో పాల్గొన్నందుకు గాను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యాయులు అభినందిస్తూ ఆత్మీయంగా సన్మానించినారు. సంఘాలకతీతంగా సమస్యల సాధనకు కృషి చేయాలన్నారు.



ఉపాధ్యాయులు గోనె శ్రీనివాస్, నక్క తిరుపతి,హట్కర్ రతన్ సింగ్,తౌటం స్వామి,వంగపల్లి శంకర్,తిరుపతి,అల్లం రాజు,రామకృష్ణ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ప్రయాణికుల కష్టాలు తీర్చాలి

### - సాయంత్రం వేళలో కరీంనగర్ నుండి జన్నారం వరకు బస్సు నడిపించాలి



జన్నారం రిపోర్టర్ జన సముద్ర న్యూస్ సెప్టెంబర్ 28

కరీంనగర్ నుండి మంచిర్యాల జిల్లా జన్నారం వరకు సాయంత్రం వేల 7 నుండి 8 గంటల మధ్య బస్సు నడిపించాలని జన్నారం మండల ప్రజలు కోరుకుంటున్నారు. జన్నారం పట్టణం నుండి హాస్పిటల్ పనుల మీద, అలాగే వేరే ఇతర పనుల నిమిత్తం వరంగల్, హైదరాబాద్ వెళ్లి వచ్చేవారికి సాయంత్రం వేళ 5 తర్వాత బస్సు లేకపోవడంతో ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి అధిక మొత్తంలో డబ్బులు చెల్లించాల్సి వస్తుంది. ఈ విషయాన్ని ఆర్టీసీ అధికారులు గమనించి సాయంత్రం ఏడు నుండి ఎనిమిది మధ్య ఒక ఏసీ బస్సు లేదా సూపర్ లగ్జరీ బస్సు కరీంనగర్ నుంచి జన్నారం వరకు వచ్చి తిరిగి జన్నారం నుండి హైదరాబాద్ కు వెళ్లే ఏర్పాటు చేస్తే జన్నారం మండల ప్రజలకు హైదరాబాద్ వెళ్లడానికి కూడా ఇంకొక్క బస్సును అందుబాటులోకి తీసుకువచ్చినట్టు అవుతుందని జన్నారం మండల ప్రజలు కోరుకుంటున్నారు.



## యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకోవాలి: కుమ్మరి రాజు

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్28 సెప్టెంబర్ భగత్ సింగ్ 117 వ జయంతి ని పురస్కరించుకుని శనివారం వివేకానంద రైసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గం, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీ లో షహీద్ భగత్ సింగ్ జయంతి వేడుకలను నిర్వహించారు. వివేకానంద రైసింగ్ సొసైటీ సభ్యులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వివేకానంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు మాట్లాడుతూ భగత్ సింగ్ భారత దేశానికి స్వాతంత్రం సాధించాలనే పట్టుదలతో కేవలం 24 సంవత్సరాల వయసులోనే దేశం కోసం ప్రాణాలు విడిచిన గొప్ప దేశభక్తుడని కొనియాడారు, నేటి యువత ప్రతి ఒక్కరూ దేశాన్ని ఎలా ప్రేమించాలో తెలుసుకోవాలంటే ప్రతి ఒక్క యువకుడు భగత్ సింగ్ చరిత్ర చదివితే అతనికి దేశం పట్ల ఉన్న దేశభక్తి తెలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో వివేకనంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రషీద్, సత్యనారాయణ, మహమ్మద్ సమీ, మహేష్ , శాంసన్, తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

జన సముద్రం జిల్లా ప్రతినిధి:

భువనగిరి పట్టణంలోని స్థానిక 27 వ వార్డ్ పలు అభివృద్ధి కార్యాక్రమాలకు ముక్య అతిథిగా విచ్చేసిన భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి 27 వ వార్డు లో సిసి డ్రైన్. సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మిగత పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు అలాగే గతంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల మోసపూరిత వాగ్దానం తో ముస్లింలకు పాత జిల్లా గ్రంధాలయం మైనార్టీ కమేటి హాల్ గా ప్రకటిస్తున్న అని అబద్ధపు హామీ ఇచ్చి ముస్లింలకు మోసం చేసిన విషయాన్ని గుర్తు చేశారు నామ మాత్రపు పత్రం ఇచ్చి మున్సిపాలిటీ కమిషనర్ గారికి ఇచ్చి కమేటి హాల్ వాడుకలోకి తెచ్చుకోవాలని దొంగ హామీ ఇచ్చారు.ఇలా గత ప్రభుత్వాల తప్పిదాలు ఖండించి.త్వరలో మేము మైనార్టీలకు కమేటి హాల్ గా ప్రకటించి వారికి కానుకగా ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక వార్డ్ కౌన్సిలర్లు. నజిమసలాఉద్దీన్..మున్సిపాలిటీ చేర్మెన్. పోతం శెట్టి వెంకటేష్. కమిషనర్ . పీసీసీ ప్రధాన కార్యదర్శి పోట్నాక్ ప్రమోద్ కుమార్. కైరం కొండ వెంకటేష్. నాయకులు మహిళ అధ్యక్షురాలు కాళ్యస్వాతి మజర్. మండల అధ్యక్షుడు ఎలిమీటి కృష్ణారెడ్డి చిక్కుల వెంకటేష్.బెండే శ్రీకాంత్.సన్నీ.స్థానిక వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శ్రీ కొత్త కళ్యాణ్ కుమార్

జనసముద్రం చిన్నంబావి /సెప్టెంబర్ 28

పెద్దకొత్తపల్లి మండల మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ సోదరుడు వెన్నచర్ల గ్రామనికి చెందిన సూర్య బాలచందర్ గౌడ్ గత పది రోజుల కింద గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే..నేడు వారి దశదినకర్మ కార్యక్రమానికి చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కొత్త కళ్యాణ్ కుమార్ హాజరై సూర్య బాలచంద్ర గౌడ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి చిత్రపటానికి నివాళులర్పించారు.. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి మనో ధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు శ్రీ కొత్త కళ్యాణ్ కుమార్ తో పాటు చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.చంద్రశేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి ఉద్యమంలో పి డి ఎస్ యు పోరాట చరిత్ర అజరామం

## విద్యారంగ సమస్యల కోసం పరిష్కారానికై విద్యార్థులు పోరుబాట పట్టాలి

## విద్యార్థి అమర వీరుల ఆశయాలను సాదిద్దాం

## పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం నరేందర్

## పి డి ఎస్ యు 50 వసంతాల స్వర్ణోత్సవ సభలో ప్రసంగించిన వ్యక్తులు




ఖానాపూర్ నియోజకవర్గం ( జన సముద్రం న్యూస్) సెప్టెంబర్ 28

ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు 50 ఏళ్ల పోరాట చరిత్ర అజరామమని అన్నారు.పిడిఎస్యు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు సిడం సాయి కుమార్ అధ్యక్షతన శనివారం జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవన్ లో పిడిఎస్యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో, పిడిఎస్యు 50 వసంతాల స్వర్ణోత్సవ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం నరేందర్ మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు చరిత్ర అజరామ%శీ% అని, విద్యార్థులు విద్యారంగ సమస్యలకై పోరాడాలని పిలుపునిచ్చారు. పిడిఎస్యు శాస్త్రీయ విద్యా విధానం కై పోరాడుతుందని అన్నారు. విద్యార్థులంతా కుల మతాల బేధాలు లేకుండా అందరూ సమ సమాజ స్థాపనకై ఉద్యమించాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని విష్మరిస్తున్నాయని, విద్యార్థులు ఐక్యంగా పోరాడి తమ హక్కులను సాధించుకోవాలని అన్నారు.కులోన్మాద మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని కోరారు. గత నాలుగు సంవత్సరాలుగా స్కాలర్షిప్స్, ఫీ రియాంబర్స్మెంట్ లు పెండింగ్లో ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఉపకార వేతనాలు విడుదల చేసేంత వరకు అవిశ్రాంతంగా విద్యార్థులు ఉద్యమించాలనిఅన్నారు. సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి నంది రామయ్య, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి కట్ల రాజన్న, మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అత్రం భుజంగ్ రావు, పిడిఎస్యు వినోద్ అశోక్,పూర్వ జిల్లా నాయకులు విజ్జగిరి నారాయణ, మనోజ్, ఐ ఎఫ్ టి యు అదిలాబాద్ జిల్లా కార్యదర్శి జగన్ సింగ్, పి ఓ డబ్ల్యు జిల్లా కార్యదర్శి లక్ష్మి, మరిహా పి డి ఎస్ యు జిల్లా నాయకులు రాణి, విజేత, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి వినోద్ విద్యార్థి సంఘాల జేఏసీ చైర్మన్ రాహుల్, విద్యార్థులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థి ఉద్యమాలు చేపడుతాం

## ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్..




దామరచర్ల మండలం.సెప్టెంబర్ 28.(జనసముద్రం న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దామరచర్ల కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని బొత్తలపాలెం ఆదర్శ పాఠశాలలో షహీద్ భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వీరన్న నాయక్ మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ స్ఫూర్తితో భవిష్యత్తులో దామరచర్ల మండల వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు చేపడుతాం అని అన్నారు,23 సంవత్సరాల వయసులోనే మన దేశం స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాన్ని గడ్డిపోచతో సమానంగా చిరునవ్వుతో ఉరికోయ్యలకు ఉయ్యాలు ఊగిన భగత్ సింగ్ త్యాగాన్ని పాఠ్యాంశాల్లో చేర్చడానికి పాలక ప్రభుత్వాలు జంకుతున్నాయి,ఢిల్లీ స్థాయిలో కూడా త్యాగాలు చేయని నాయకులను డిల్లీ స్థాయిలో ప్రచారం చేస్తున్నాయి,ప్రభుత్వాలు చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్ ఆశయాలు పాలక ప్రభుత్వాలు చేరిపివేస్తున్న ఈ దేశంలో యువతి,యువకుల గుండెల్లో చేరగని ముద్రవేసిన వ్యక్తి భగత్ సింగ్ అన్నారు,ఈ దేశ యువత రాజకీయాల్లోకి వచ్చి భగత్ సింగ్ స్ఫూర్తితో దేశ ప్రజలకు సేవ చేయాలని అన్నారు,దేశంలో మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా యువతి,యువకులు పోరాటాలు నిర్వహించాలని దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతి,యువకుల సమస్యలను గాలికి వదిలేసిన బిజెపి ప్రభుత్వంపై బలమైన విద్యార్థి యువజన ఉద్యమాలు నిర్వహించి ఈ దేశ యువతకు ఆదర్శంగా ఉండాలని పిలుపునిచ్చారు,భగత్ సింగ్ సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి బ్రిటిష్ వారి గుండెల్లో నిద్రపోయిన వ్యక్తి భగత్ సింగ్ అని కొనియాడారు,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జీవిత చరిత్రను భగత్ సింగ్ పోరాటాన్ని పాఠ్యాంశాలలోకి చేర్పించాలని భగత్ సింగ్ కు భారతరత్న ఇవ్వాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు.ఇట్టి కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సింహాద్రి ,దత్తు,బంటి, నరసింహ, సందీప్, అజయ్, అంజలి, పావని, మనిషా, పాల్గొన్నారు.

# కలెక్టరెట్ ముందు యూఎస్పిసి నిరసన ప్రదర్శన

## యూఎస్పిసి ఉపాధ్యాయులు ఏవో జగన్ కు వినతి పత్రం



జన సముద్రం జిల్లా ప్రతినిధి:రేషనల్కెజేషన్ జి.ఓ.25 నిబంధనలను మార్చాలి అశాస్త్రీయమైన సర్దుబాటు ప్రక్రియను నిలుపుదల చేయాలిఉపాధ్యాయుల సర్దుబాటుతో బదిలీ అయిన ఎస్.జి.టి.లను రిలీవ్ చేయాలిఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలిఅనే డిమాండ్ తో యూఎస్పిసియాదాద్రిభువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది.%-%ఈ సందర్భంగా యూఎస్పిసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులు సిలివేరు మహేష్,జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు ముక్కెర్ల యాదయ్య, మైలారం సత్తయ్య, ఎమ్. వెంకట్ రెడ్డి, బోయ రాములు మాట్లాడుతూ తరగతి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండి విద్యార్థులను వారి తల్లిదండ్రులను ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించవలసి ఉండగా అశాస్త్రీయమైన జి.ఓ. 25 అమలు చేయాలని పాఠశాల విద్యా సంచాలకులు జిల్లా కలెక్టర్లను ఆదేశించడాన్ని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ( యూఎస్పిసి)కమిటీ తీవ్రంగా ఖండిస్తుందనిప్రాథమిక పాఠశాలలో 11 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు అదే విధంగా 60 మంది విద్యార్థులకు కూడా ఇద్దరే ఉపాధ్యాయులను కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమైన విషయం. ఇటీవల జరిగిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలలో పాఠశాల విద్యా శాఖ పాటించిన నిబంధనలను కూడా అమలు చేయడకపోవడం పట్ల యూఎస్పిసిఆందోళన వ్యక్తం చేస్తుందని .ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులుండే విధంగా, 40 మంది వరకు ఇద్దరు, 60 మంది వరకు ముగ్గురు, ప్రతి 20 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుని చొప్పున కేటాయించాలని, ప్రతి ప్రాథమిక పాఠశాల కు ప్రధానోపాయుడిని నియమించి ఉపాధ్యాయులను భోదనేతర పనుల నుండి మినహాయించాలని కోరారు .నేటి సామాజిక పరిస్థితులను పరిగణలోనికి తీసుకొని ఉన్నత పాఠశాలలో ప్రతి 25 మంది విద్యార్థులకు ఒక సెక్షన్గా పరిగణించి ప్రభుత్వ ఉత్తర్వులు 25 ను సవరించాలని యుఎస్పిఈసి డిమాండ్ చేస్తుంది తెలిపారు .డియస్సీ నియామకాలు జరగాల్సిన సమయంలో సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వటాన్ని బట్టి నియామకాలు ఇప్పట్లో చేసే ఉద్దేశ్యం లేదా అనే అనుమానం కలుగుతున్నదని .ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ ద్వారాన్కైన బదిలీ అయిన ఎస్.జి.టి. ఉపాధ్యాయులందరినీ రిలీవ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .నిరసన అనంతరం కలెక్టర్ కార్యాలయంలో డిఇఓ గారికి మెమోరాండం ఇవ్వటం జరిగిందిఈ కార్యక్రమంలో ఉసేపిసి యు పి ఎస్ సి నాయకులు మెతుకు సైదులు, ఎన్ లక్ష్మి నర్సింహారెడ్డి, కె. శ్రీనివాస్,ఎస్. భాస్కర్, కృష్ణమూర్తి,జి.వి.రమణారావు, లింగయ్య, జి. బాలయ్య, జె కరుణాకర్, పి. గోపాల్ కృష్ణ, ఎస్.పరమేశం, బి.నర్సిరెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే సంబరాలు




జనసముద్రం న్యూస్:(సెప్టెంబర్ 28) హుజురాబాద్.

హుజురాబాద్ పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులు,ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వెల్కమ్ పార్టీ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వి. అంజనేయరావు అధ్యక్షతన స్థానిక ఏసిపి శ్రీనివాస్ జీ, పట్టణ సిఐ తిరుమల్ గౌడ్,డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిరా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ వేడుకనుద్దేశించి ఏసిపి శ్రీనివాస్ జీ, సిఐ తిరుమల్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు మీరు అసంఘటిత కార్యకలాపాలకు దూరంగా ఉంటూ,ఎలాంటి నేరాలకు పాల్పడకుండా,చదువుకొని ఉన్నత స్థానంలో స్థిరపడాలని చెప్పారు.ఇదే క్రమంలో ఆంటీ డ్రగ్స్,ఆంటీ రాగింగ్ పోస్టర్ ను విడుదల చేసారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ ఆంజనేయరావు మాట్లాడుతూ ఎంతో భవిష్యత్ ఉన్న మీరు మాదక ద్రవ్యాల బారిన పడకుండా,కళాశాలకు క్రమం తప్పకుండా వచ్చి మంచిగా చదువుకొని ఉన్నత స్థానంలో స్థిరపడాలని చెప్పారు. విద్యార్థుల మధ్య మంచి స్నేహాభావం ఏర్పడి, ఒకరికొకరు పరిచయం చేసుకుని, కలిసికట్టుగా సాంస్కృతిక కార్యక్రమాలు,ఆటలు పాటలు, అందరినీ ఆకట్టుకున్నాయి. ముఖ్యముగా తెలంగాణ ఉద్యమంలో ఉద్రుతలు ఊగించిన చూడ చక్కని తల్లి పాటకు నృత్యం అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కోర్టు జడ్జి...చేతుల మీదుగా పులిహోర, వాటర్ బాటిళ్లు అందజేత.

## ఇంటర్నేషనల్ లైన్స్,మెయిన్స్ క్లబ్, లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

## సుమారుగా 350 మందికి అందజేత



జనసముద్రం న్యూస్, మిర్యాలగూడ, సెప్టెంబర్ 28:

లోక్ అదాలత్ కార్యక్రమం ఏర్పాటు చేయడం వల్ల అక్కడికి స్థానికంగా, గ్రామాలకు సంబంధించి కేసు విషయంలో రాజీ పడుట కొరకు ఈ కార్యక్రమానికి వస్తారు కాబట్టి వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా పట్టణంలోని లైన్స్ క్లబ్, ఇంటర్నేషనల్ లైన్స్, ఇంటర్నేషనల్ మెయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షులు లింగయ్య,జనరల్ సెక్రటరీ బిఎమ్ నాయుడు, రాష్ట్ర రైస్ మిల్ ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్ ఆధ్వర్యంలో కోర్టు జడ్జి మరియు మిగతా జడ్జిల చేతుల మీదగా పులిహోర ప్యాకెట్లు,వాటర్ బాటిల్స్ ను సుమారుగా 350 మందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ మెంబర్స్ మాధవ రెడ్డి, గుండా గోపాలకృష్ణ,బాల శ్రీనివాస్ నాయుడు, సాధినేని శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ పోషకాహారాన్ని, ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా పోషణ్ అభియాన్ కార్యక్రమం



జనసముద్రం చిన్నంబావి /సెప్టెంబర్ 28

నేడు చిన్నంబావి మండల కేంద్రంలోని పోషణ్ అభియాన్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సంపూర్ణ పోషకాహారాన్ని లక్ష్యంగా చేసుకుని పిల్లలు, గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులకు పోషకాహార ఫలితాలను మెరుగుపరచడానికి భారత ప్రభుత్వ ప్రధాన కార్యక్రమంగా పోషణ్ అభియాన్ మార్చి 2018లో ప్రారంభించారు అని తెలియజేశారు.దేశంలోని వ్యాధి మరియు పోషకాహార లోపానికి ఆరోగ్యం, మరియు రోగనిరోధక శక్తిని పెంపొందించే పద్ధతులను అభివృద్ధి చేయడంపై పునరుద్ధరణతో, పోషకాహార కంటెంట్, డెలివరీ, ఔట్రీచ్ మరియు ఫలితాన్ని బలోపేతం చేయడానికి సమగ్రమైన, ఏకీకృత వ్యూహాన్ని అమలు చేయడం లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమణారావు,మండల తహసీల్దార్ ఇక్బల్,డీటీ శ్రీనివాసులు, సూపర్వైజర్ ఆసియా, గిర్ధవర్ రాముడు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు



# గ్యాస్ సబ్సిడీ పత్రాలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

## త్వరలో నూతన రేషన్ కార్డులు హెల్త్ కార్డులు

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి

జనసముద్రం న్యూస్ భీమారం: తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి పాటుపడే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు శనివారం రోజున భీమారం మండల కేంద్రం లోని రైతు వేదిక వద్ద అర్హులైన మహిళలకు గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేశారు అలాగే అనారోగ్యంతో రోడ్డు ప్రమాదాలలో ఆసుపత్రులలో చికిత్స పొందిన మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను అందజేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉండడం చేత కొంత పథకాలు అమలులో ఇబ్బంది ఉన్నట్టు తెలిపారు అలాగే ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేర్చుతామని ఎమ్మెల్యే తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి మధుసూదన్ ఎంపీ ఓ సతీష్ రెడ్డి భీమారం మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



# నిరుపేద కుటుంబానికి సబ్బని చేయూత ఆర్థిక సహాయం అందజేత

జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి

మండలం లోని ధర్మరాజుపల్లి గ్రామానికి చెందిన కోట లక్ష్మణ్ అనారోగ్య తో మృతి చెందగా శనివారం ఆయన కుటుంబాన్ని సామాజికవేత్త సబ్బని వెంకట్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపి 10,000/- ఆర్థిక సహాయం చేశారు. అనంతరం వారి పిల్లల చదువుల నిమిత్తం వారు చదివే స్కూల్ యాజమాన్యం తో మాట్లాడి ఫీజు రాయితీ ఇవ్వాలని కోరారు. లక్ష్మణ్ కుటుంబానికి అండగా ఉంటా అన్నారు.ఈ కార్యక్రమంలో సంగెం సత్యనారాయణ, చిలుకమారి శ్రీనివాస్, కుడికాల సాయి, ఇప్పలపల్లి శ్రీనివాస్, జనార్ధన్, వడ్డేపల్లి సాయి, తదితరులు పాల్గొన్నారు



# సీఎం సహాయనిధి చెక్కును అందచెసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

దామరచర్ల మండలం.సెప్టెంబర్ 28.(జనసముద్రం న్యూస్):

నిరుపేదలకు సీఎం సహాయనిధి అనేది ఒక వరం అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మోహన్ రెడ్డి అన్నారు,దామరచర్ల మండల కేంద్రంలోని బి రాములు అనారోగ్య సమస్యలచే ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది,నిరుపేద కుటుంబమైన తనకు సీఎం సహాయనిధి నుంచి డబ్బులు మంజూరు చేసి తనకు సహాయం చేయాలని అర్జీ పెట్టుకున్నారు, మిర్యాల గూడ నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి చొరవతో బి రాములుకి సీఎం సహాయనిధి ద్వారా 24000 వెల రూపాయల చెక్కును మంజూరు చేయించారు,అట్టి చెక్కును శాసనసభ్యుల ఆదేశానుసారం మండల కేంద్రంలోని వారి స్వగృహంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందించారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గాలిబ్, సందాల శంబయ్య,గాలి రవీందర్ రెడ్డి,మేడి సందీప్,క్రాంతి,వెంకటరమణ పాల్గొన్నారు.



## ఎడ్ల వెంకన్న మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన టిపిసిసి నియోజకవర్గ కో ఆర్డినేటర్ బండి శ్రీనివాస్ గౌడ్,

జన సముద్రం (డోర్నకల్ డివిజన్)

మహబూబాద్ జిల్లా కురవి మండలంలోని నల్లెల్ల గ్రామం లో అకస్మాత్తుగా మరణించిన కాంగ్రెస్ సీనియర్ బీసీ నాయకుడు ఎడ్ల వెంకన్న మృత దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన టిపిసిసి నియోజకవర్గ కో ఆర్డినేటర్ బండి శ్రీనివాస్ గౌడ్, నల్లెల్ల గ్రామ పార్టీ అధ్యక్షుడు బండి మల్లయ్య ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బండి రమేష్, చందూలాల్, రాంసింగ్, తెదేపా మండల అధ్యక్షుడు పేరం వీరాస్వామి తదితరులు.

## గ్యాస్ సబ్సిడీ పత్రాలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత

### – ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి

జన సముద్రం న్యూస్ జైపూర్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి పాటుపడే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు శనివారం రోజున జైపూర్ మండల కేంద్రంలో అర్హులైన మహిళలకు గ్యాస్ సబ్సిడీ పత్రాలు అందజేశారు అలాగే అనారోగ్యంతో రోడ్డు ప్రమాదాలలో ఆసుపత్రులలో చికిత్స పొందిన మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను అందజేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉండడం చేత కొంత పథకాలు అమలులో ఇబ్బంది ఉన్నట్టు తెలిపారు అలాగే ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేర్చుతామని ఎమ్మెల్యే తెలియజేశారు ఈ కార్యక్రమంలో జైపూర్ తహసిల్దార్ వనజ రెడ్డి మండల అభివృద్ధి అధికారి ఎంపీ ఓ శ్రీపతి బాపూరావు జైపూర్ మండలం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## ఆరోగ్య లక్ష్మి, కౌమార దశ భద్రత గురించి వివరణ

### - సిడిపిఓ ఆర్.మమత.

జన సముద్రం న్యూస్, మిర్యాలగూడ, సెప్టెంబర్ 28: పోషణ మాసం కార్యక్రమం సందర్భంగా లబ్ధిదారులకు ఆరోగ్య లక్ష్మి, కౌమార దశల భద్రత గురించి వివరించుటకు పట్టణంలోని అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో యాదగిరి పల్లి అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓఆర్. మమత హాజరయ్యి వీటి గురించి వివరించడం జరిగింది. వివరణ..పిల్లలు, మహిళలు కౌమార దశల భద్రత గురించి ఈరోజు షెడ్యూల్లో భాగంగా యాదగిరి పల్లి హైస్కూల్లో 9,10వ తరగతి పిల్లలకు కౌమార దశలో తీసుకోవలసిన జాగ్రత్తలు, సేఫ్ టచ్,అన్ సేఫ్ టచ్ గూర్చి వివరించి తెలిపారు. హాజరైన సెర్ప్ గ్రూప్ సభ్యులకు,పిల్లల తల్లిదండ్రులకు, యుక్త వయస్సు పిల్లలకు కౌమార దశ భద్రత గురించి వివరంగా ఉపన్యాసించారు.ఈ కార్యక్రమానికి హెల్త్ స్టాఫ్, సూపర్వైజర్ హేమదేవి, అంగన్వాడీ టీచర్లు,భాగ్యాలక్ష్మి ,జె.లక్ష్మి, సత్యలక్ష్మి, నాగుర్బీ, ఏఎన్ఎం వినోద, లబ్ధిదారులు, వృద్ధులు, పిల్లల తల్లిదండ్రులు, సర్ఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయిలో పత్తి వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయ విస్తీర్ణ అధికారి త్రి సంధ్య

ఖానాపూర్ నియోజకవర్గం (జన సముద్రం న్యూస్) సెప్టెంబర్ 28 ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండలంలో బుధవారం రోజున ఉదయం బాదం పల్లి గ్రామంలో పత్తి మరియు వరి పంట లను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. వరిలో సుడిదోమ మొగిపురుగు ఆకుముడత పురుగు తెగులు గమనించడం జరిగింది. సుడిదోమ నివారణకు బ్యుప్రోఫెజిన్ 25% ఎస్సీ 320మి ల్లీ/200లి,,/ఆక్రీ లేదా పైమెట్రోజిన్ 50%వేట్ 120గ్రాం/200 లి,,నీటికి పిచ్కారి చేయాలి. మొగి పురుగు మరియు ఆకు ముడత పురుగుల నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ మి.లి/1లి. నీటికి పిచికారి చేయాలి. మొదటి దశలో సింథటిక్ పరిథరాయిడ్స్ వాడడం వలన వరి మరియు పత్తిలో తర్వాత దశలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరుగుతుంది . ముందుగా కాలిబాటలు తీయడం వలన సుడిదోమ ఉధృతి తగ్గించవచ్చు. సాయంకాల సమయంలో గట్లపై మంటలు వేయడం వలన పురుగుల ఉధృతి తగ్గించవచ్చు. పత్తిలో గులాబీ రంగు మరియు రసం పీల్చే పురుగులను గమనించడం జరిగింది. గులాబీ రంగు పురుగు నివారణకు నివారణకు నోవాలురాన్ 10%ఇసి1మి.లి/లి,,. తెల్ల దోమ పచ్చ దోమ నివారణకు ట్రై యాసోఫాస్ 40%ఈ సి 2.25మీ.లి/1లి,,నీటికి కలిపి పిచికారి చేయాలి. తా మరపురుగు గమనించినట్లయితే ఫిప్రొనిల్ మిల్లి /1లీ,,నీటికి పిచికారి చేయాలి. ఈ క్షేత్రస్థాయి సందర్శనలో వ్యవసాయ అధికారి సంగీత , వ్యవసాయ విస్తరణ అధికారి త్రి సంధ్య మరియు రైతులు చెట్పల్లి లచ్చన్న, చీపిరిశెట్టి రాజన్న,మోటపలుకుల కలవ్వ తదితర రైతులు పాల్గొన్నారు.

## తొర్రుర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్

### డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 28 మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ తొర్రుర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.5 ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలియజేసారు.వర్టికల్స్ వారీగా అధికారులు మరియు సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు.అనంతరం అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తొర్రుర్ సీఐ జగదీష్, ఎస్.ఐలు ఉపేందర్, రామ్ జీ,ట్రైనీ ఎస్.ఐ కృష్ణ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజీ మార్గమే రాజమార్గం“ఇరు పక్షాలు రాజీపడితే”“ ఇరుపక్షాలు గెలిచినట్లే సురేష్ ,సీనియర్ సివిల్ జడ్జి.




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 28 మహబూబాబాద్ జిల్లా కోర్టు పరిధిలో లోక్ అదాలత్ లో కేసును రాజీ చేసుకోడంవలన ఇరుపక్షాలు గెలిచినట్లేనని అదే కోర్టులో జడ్జిమెంట్ వస్తే ఒక పక్షమే గెలుస్తుందని, మరోపక్షం ఓడిపోతుందని, ఓడిపోయినోడు కోర్టులో ఏడిస్తే, గెలిచినోడు ఇంటికిపోయి ఏడుస్తాడని సామెత అందుకనే లోక్ అదాలత్ లో కేసులను రాజీ చేసుకుని ప్రశాంతమైన జీవితం గడపాలని సీనియర్ సివిల్ జడ్జి సురేష్ చెప్పారు.మహబూబాబాద్ ఇన్ ఛార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ. బి. రవీంద్రశర్మ అదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహబూబాబాద్ వారి ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో జడ్జి మాట్లాడుతూ పైవిదంగా చెప్పడం జరిగింది.వివిధ కేసుల్లో కక్షిదారులు తమ కేసులను రాజీ కుదుర్చుకోవాలని సూచిం చారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడ గలిగే క్రిమినల్, సివిల్ భూ తగాదా, మోటార్ వాహన ప్రమాదం, వివాహ, కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు,చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరీ (దొంగతనాలు),ట్రాఫిక్, ఈ చలాన్ కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కక్షిదారులు తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టుల్లో తెలియజేసి రాజీ కుదుర్చుకుని కుటుంబసభ్యులతో ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు.ఈ సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి తిరుపతి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పద్మాకర్ రెడ్డి, జిల్లాకోర్టు పబ్లిక్ ప్రాసెక్యూటర్, చిలుకమారి వెంకటేశ్వర్లు, జిల్లా కోర్ట్ పరిపాలనధికారి క్రాంతికుమార్, న్యాయ వాదులు, పోలీసు అధికారులు,కోర్ట్ కానిస్టేబుల్స్, కక్షిదారులు పాల్గొన్నారు.



## బస్సులో పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చిన తల్లి కోదాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో మహిళ ప్రసవం

మునగాల ప్రతినిధి జనసముద్రం న్యూస్ షిఫ్ట్ 28 కోదాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో సూర్యాపేట నుంచి కోదాడకు శనివారం గర్భిణీ స్త్రీ వస్తుండంగా మునగాల మండల పరిధిలోని తాడువాయి స్టేజి వద్దకు రాగానే మహిళ నొప్పులతో బాధపడంతో గమనించిన డ్రైవర్ బస్సు పక్కకు ఆపాడు. దీంతో ప్రయాణికులు మహిళకు డెలివరీ చేశారు. పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది వివరాల్లోకి వెళ్తే కోదాడ మండలం గుడిబండ గ్రామానికి చెందిన మహిళ అలివేలు పురిటి నొప్పులతో బాధపడుతున్నంగా ఆర్టీసీ డ్రైవరు స్పందించి బస్సును పక్కకు ఆపి తోటి మహిళా ప్రయాణికుల సహాయంతో ఆమెకు సహాయం చేశారు. ఆమె పండంటి ఆడబిడ్డకి (మహాలక్ష్మి )కు జన్మనిచ్చింది. వెంటనే సిబ్బంది 108కు కాల్ చేసి ఆమెను సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. తల్లి బిడ్డ యోగ క్షేమంగా గురించి. కోదాడ డిపో మేనేజర్ వారి వివరాలు తెలుసుకున్నారు. వెంటనే స్పందించిన డిపోకు చెందిన డ్రైవర్ కండక్టర్లను అభినందించారు.



## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు లభించేలా కృషి చేస్తాం.

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ న్యూస్28 సెప్టెంబర్:

జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయంలో ప్రెస్ అకాడమి మరియు జిల్లా నాయకుల సూచనల మేరకు మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం వాయుపురి లోని సుమంగళి ఫంక్షన్ హాల్ లో మల్కాజిగిరి నియోజకవర్గ జర్నలిస్టుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అర్హులైన జర్నలిస్టుల వద్ద ఇండ్ల స్థలాల కొరకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ ప్రెస్ అకాడమీ రూపొందించిన నిబంధనల మేరకు మల్కాజిగిరి లో పనిచేస్తున్న ప్రతి విలేఖరికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జార్జి విల్సన్,బాలాజీ గౌడ్, గిరి గౌడ్, అక్కల రాజు గౌడ్, మహేష్ గౌడ్, మల్లేష్ గౌడ్,మురళీ యాదవ్, పాండు గౌడ్, అనబత్తుల రమేష్, సువర్ణ, గడ్డమీద సాయికుమార్, శివకుమార్ ,తుపాకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి

### – బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్

మునగాల ప్రతినిధి జన సముద్రం న్యూస్ 28 .వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా శనివారం నాడు మునగాలలో ఎమ్మార్వో ఆంజనేయులు కి వినతిపత్రం ఇచ్చి మాట్లాడుతూ తల్లిదండ్రులను వయోవృద్ధులను తమ కుమారులు కోడళ్ళు సాధకపోవడం వలన బస్టాండ్లో రోడ్ల వెంబడి ఆశ్రమాలలో ఉంటే అనారోగ్యాన్నికి బలై అనాథలుగా చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా తల్లి నవ మాసాలు పొత్తికడుపులో మోసి రక్తం చిందించకుంటు బయటపడ్డామని కానీ ఇప్పుడు మనము ఆ అమ్మని వీధిపాలు చేస్తున్నామని అలాగే తండ్రి గుండెల మీద ఆడుకున్న వనం ఈరోజు తండ్రిని ఆశ్రమాలపాలు బస్టాండ్లో పాలు చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా సమాజంలో మార్పు వచ్చి చట్టబద్ధంగా వచ్చిన వయోవృద్ధుల సంరక్షణ చట్టం ద్వారా ఆర్డీవో కి ఫిర్యాదు చేస్తే ఆస్తులు తిరిగి ఇవ్వడం భరణం లభిస్తాయని ఇప్పటికైనా తల్లిదండ్రులను వృద్ధులను గౌరవంగా చూడాలని ఆయన అన్నారు ఈ చట్టం అమలులో ఉన్న గ్రామీణ ప్రాంతాలలో చైతన్యం లేకపోవడం నా ఎన్నో ఘోరాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ఈ చట్టాన్ని గ్రామీణ ప్రాంతాలలో ప్రచారం చేసి వయవృద్ధులు ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు



## సఖి కేంద్రాన్ని సదర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద,కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క

ఖానాపూర్ నియోజకవర్గం (జనసముద్రం న్యూస్ )సెప్టెంబర్ 28

ఖానాపూర్ నియోజకవర్గం లోని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సఖి కేంద్రాన్ని శనివారం రోజున రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలు రిజిస్టర్లను పరిశీలించి కేసుల వివరాలను కేంద్ర నిర్వాహకురాలు సరస్వతిని అడిగి తెలుసుకున్నారు. బాధితులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. బాధితులకు అండగా నిలవాలని సూచించారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణక్క, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# జమిలి ఎన్నికలతో సమాఖ్య స్ఫూర్తి ధ్వంసం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 28

మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని బిజెపి నాయకత్వంలో గల ఎన్డీఏ ప్రభుత్వ కూటమి మంత్రివర్గం ఆమోదించిన జమిలి ఎన్నికల విధానం దేశ సమైక్య స్ఫూర్తిని ధ్వంసం చేస్తుందని సిపిఐ( ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంద మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నేడు జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం,దేశ సార్వభౌమ అధికారం, సమైక్యస్ఫూర్తిపై నిలబడి కొనసాగు తుందని దానిని కేంద్ర ప్రభుత్వం తమ అనాలోచిత విధానం తో తీవ్ర విఘాతం కల్పిస్తుందని అన్నారు. భారతదేశంలోని బిన్న రాష్ట్రాలు భిన్న రాజకీయ భౌగోళిక భౌతిక ఆర్థిక సామాజిక తేడాలు గుర్తించిన రాజ్యాంగం వాటిని కాపాడుకుంటూనే అభివృద్ధి వైపు ప్రయాణించాలని అనేక నియమాలను రూపొందించింది అని అన్నారు. ఒకే దేశం,ఒకే జాతి, ఒకే ఎన్నిక పేరుతో ఆర్ఎస్ఎస్ రూపొందించిన హిందూత్వ సిద్ధాంతాన్ని వ్యూహాత్మకంగా ఎన్డీఏ పేరుతో అమలకులుకుంటుందని అన్నారు. మనదేశం లో ఉన్న బహుళ పార్టీల రాజకీయ వ్యవస్థలను వాటి ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకునే హక్కునుప్రజల కలిగి ఉన్నారని అంన్నారు.దాన్ని రద్దు చేయడమంటే నియంతృత్వ విధానాల వైపు దేశాన్ని నడిపించటమేనని అన్నారు. ప్రజల ప్రజాస్వామ్య హక్కు ను కలరాయటానికి ఒక పథకం ప్రకారం కుట్ర చేయటం అన్నారు.నూతన న్యాయ చట్టాలను చర్చలు లేకుండా అమలుకు పునుకోవటం,దేశ కార్మిక వర్గాన్ని లేబర్ కోల్డ్ పేరుతో కట్టు బానిసలుగా మార్చే ప్రయత్నం ప్రజల అర్థం చేసుకొని పోరాడాలని పిలుపునిచ్చారు.జర్మనీ దేశంలో అడల్ట్ హిట్లర్ పాసీజం తీసుకురావ డానికి ముందు ఇలాంటి రాజ్యాంగం సంస్థలను నిర్వీర్యం చేయటం లాంటి వికృత పనులు అనేకం చేపట్టిన విషయాన్ని మరువరాదని చంద్రన్న గుర్తు చేశారు. హైదరాబాదులో హైడ్రా



పేరుతో అక్రమ భూకబ్జాదారులైన దనిక వర్గాల ఇండ్లను కుల కొడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల ఇండ్ల జోలికి వస్తే సహించమని అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ ద్వారా పేద సామాన్య దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల ప్రజలు వేసుకున్న గుడిసెలకు నోటీసులు ఇవ్వడం సరికాదని అన్నారు.నిర్దిష్టమైన సర్వేలు నిర్వహించి అవినీతి అక్రమాలకు చావులేకుండా గుడిసె వాసులకు ప్రత్యామ్నాయం చూపాల్సిన బాధ్యత మున్సిపాలిటీపై ఉందని అన్నారు.లేదంటే ప్రజా ఆందోళన తీవ్రతరం అవుతుందని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో లిసిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, జిల్లా నాయకులు ముంజంపల్లి వీరన్న,డివిజన్ సహాయ కార్యదర్శి బిల్ల కంటి సూర్యం డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు,పల్లెల పాపారావు,కేసముద్రం మండల సహాయ కార్యదర్శి ఫైండ్ల యాకయ్య మండల నాయకులు మోష తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు



## ప్లాస్టిక్ వాడొద్దు ప్లాస్టిక్ తో ప్రమాదం ఉంది

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 28 చౌడాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో కార్యదర్శి రాజిరెడ్డి దుకాణ యజమానులను పిలిచి ప్లాస్టిక్ నిషేధంపై అవగాహణ కల్పించడం జరిగింది ప్లాస్టిక్ వాడటంవల్ల పర్యావరణము దెబ్బ తినడం జరుగుతుందని తెలపడడం జరిగింది,గ్రామ ప్రజలు కూడా కిరాణా షాపులకు వెళ్ళేటప్పుడు గొనె సంచి గాని బట్ట సంచి గాని తీసుకొని సరుకులు తెచ్చుకోవాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజీ రెడ్డి రాజు శ్రావణ్ శేషి రవి నరేందర్ ఉస్మాన్ హమద్ వీరేషం శివకుమార్ బి.వెంకటేష్ రాములు బంధ్యయ్య శ్రీను మిల్లర్ రాములు, కారోబార్ నరేష్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కంగ్టి లో టీ వై జె ఏఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డా.తనుగుల జితేందర్ రావు జన్మదిన వేడుకలు

జనసంద్రం న్యూస్ కంగ్టి ప్రతినిధి సెప్టెంబర్ 28 సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో శనివారం నాడు టీ వై జె ఏఫ్ కంగ్టి మండల శాఖ అధ్వర్యంలో రాష్ట్ర టీ వై జె ఏ ఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ తనుగుల జితేందర్ రావు జన్మదిన వేడుక కేక్ కట్ చేసి ఒకరికొకరు ప్రేమపూర్వకంగా కేక్ తినిపించుకున్నరు.టీ వై జె ఏ ఫ్ మండల అధ్యక్షులు షేక్ జలీల్ మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని కోరారు ఇ కార్యక్రమంలో ,ఎన్.ప్రకాశ్,వగ్గే. శిశిర్, సుత్తి ,మోహన్, హలిగే.సంజీవ్, నడిమిదొడ్డి.గణేష్, షోహెల్, మాజహర్, తదితరులుపాల్గొన్నారు.



## అధికారులు ఇప్పటికైనా స్పందించండి

### - గుండె పంగు వెంకటేశ్వర్లు

మునగాల ప్రతినిధి జన సముద్రం న్యూస్ 28

మునగాల మండలం కోదండరామపురం గ్రామం లో ఇటీవల కురిసిన భారీ వర్షాల ప్రభావం వలన పలు ఇండ్లు గోడలు నాని వర్షానికి కురిసి ఇంటి పైకప్పు కుంగి కూలే పరిస్థితికి వచ్చాయని గ్రామ ప్రజలు వాపోయారు వివరాల్లోకి వెళ్తే గుండె పంగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూఇటీవల కాలంలో తెలంగాణ వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల వలనకోదండ రామాపురం గ్రామంలో ఎస్సీ కాలనీ లో పలు ఇల్లు తడిసి నాని ఇంటిపై కప్పు కుంగి ఇల్లు కూలే స్థితికి వచ్చినాయి అని ప్రాణాల్ని గుప్పిట్లో పెట్టుకొని ఇండ్లలో నివసిస్తున్నామని పూరి ఇల్లు పెంకుటిల్లు రేకు లిల్లు పూర్తిగా కురిసి కుంగి కూలే పరిస్థితికి వచ్చాయని పలువురు నా దృష్టికి తీసుకొచ్చారని అలాగే మా ఇల్లు కూడా కూలే పరిస్థితికి వచ్చిందని ప్రభుత్వం మా గ్రామాన్ని శిధిల వ్యవస్థకు వచ్చినటువంటి మాఇల్లుల కి అధికారులు ఇప్పటికైనా స్పందించి న్యాయం చేయాలని మీడియా ముఖంగా ఆయన కోరారు



## జనసేన ఆలయ శుద్ధి కార్యక్రమం లో నిమ్మనపల్లి పవన్ కుమార్



లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 28 తిరుమలలో లడ్డు అప విత్రమైన కారణంగా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ గారు పిలు పుమేరకు ఆలయ శుద్ధి కార్యక్రమం రాష్ట్ర మొత్తంలో ఏడు రోజులు పాటు జరపాలని జనసేన నిర్ణయించిన కారణం గా నిన్నటి రోజున నిమ్మనపల్లి పవన్ కుమార్ కుటమి నాయకులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు మిత్ర ధర్మం పాటిస్తూ టిడిపి నాయకులు, కార్యకర్తలుబిజెపి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని, నీటితో శుద్ధి చేసి పసుపు నీళ్లు చల్లి అలాగే స్వామివారి ప్రతిమను పాలు,నెయ్యి, నీరు తో శుద్ధి చేసి పూల హారంతో అలంకరించి, స్వామి ముందు అందరూ మోకరిల్లి స్వామి జరిగినటువంటి తప్పుకు మమ్మల్ని అందరినీ మన్నించాలని రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా జీవించాలని స్వామివారిని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్, రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ కార్యదర్శి ఎస్ ఎం డి షఫీ నాయక్, టిడిపి ప్రచార కార్యదర్శియనమల విశ్వనాథ్, బిజెపి నాయకుడు, కృష్ణయ్య, ఏపీ ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షుడు చెన్నకేశవులు ఆదిమూలం రెడ్డి శేఖర్, గంటా వెంకటకృష్ణ, కట్టమీద ఆంజనేయులు, కడియాల ప్రసాద్, వట్టికాళ్ళ బాలకృష్ణ,భాస్కర్, కార్యకర్తలు స్వామివారి భక్తులు తదితరులు పాల్గొన్నారు

# మాచర్ల లో ఘనంగా జరిగిన గుర్రం జాషువా 129వ జయంతి కార్యక్రమం





జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 28, పల్నాడు జిల్లా, మాచర్ల.

నవయుగ కవి చక్రవర్తి, పద్మభూషణ్ బిరుదాంకితుడు గుర్రం జాషువా 129వ జయంతి కార్యక్రమం 28-9-24 శనివారం మాచర్ల పట్టణంలోని గుర్రం జాషువా విగ్రహం దగ్గర ఘనంగా జరిగింది. ఈ 129వ జయంతి సందర్భంగా పలువురు ఆయనకు దళిత బహుజన బీమ్ సేన, డప్పు మరియు జానపద కళాకారుల ఆధ్వర్యంలో నివాళులు అర్పించటం జరిగింది. ఈసందర్భంగా దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపొగు జార్జి మాట్లాడుతూ గుర్రం జాషువా 129వ జయంతి ఏర్పాటు చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయం అన్నారు. వినుకొండ మండలం చాత్రగడ్డపాడులో 28-9-1895వ సం.లో గుర్రం వీరయ్య, లింగమ్మ దంపతులకు పుట్టడం జరిగింది, ఆయన బాల్యం అంతా వినుకొండ మండలం చాత్రగడ్డపాడు గ్రామంలో చదువుకోవడం జరిగింది. అదేవిధంగా అంటరానితనాన్ని అతను చదువుకునే పాఠశాలలో ఎదుర్కోవడం జరిగింది. విద్య ద్వారానే సమాజంలో మానవ విలువ లూ ఉంటాయని ఆయన ఎన్నో రచనలు చేశాడు. ఆధునిక కవులలో స్థానం పొందిన కవి గుర్రం జాషువా. గుర్రం జాషువా రచనలు.. గబ్బిలం నేతాజీ,పిర దౌశీ . బాపూజీ. స్వయంవరం, ముంతాజ్ మహల్ ఆయన పొందిన ఎన్నో బిరుదులు. ఎన్నో సత్కారాలు అందుకున్నాడాయన. కవిత విశారద, కవి కోకిల, కవిదిగ్గజ, నవయుగ కవి చక్రవర్తి, మధుర శ్రీనాథ, విశ్వకవి సామ్రాట్ గా ప్రసిద్ధి అయ్యాడు. 1970 సంవత్సరంలో భారత ప్రభుత్వము ఆయనకు పద్మభూషణ్ పురస్కారం ఇవ్వడం జరిగింది అని అన్నారు. డప్పు మరియు జానపద కళాకారుల వ్యవస్థాపక అధ్యక్షులు ఆదిరాల ఆదాము మాట్లాడుతూ ఆయన ఎన్నో అవార్డులు తీసుకోవడం జరిగింది . ఆయన మహాకవి. గుర్రం జాషువా ఆయన రచనల ద్వారా సమాజంలో ఉన్నటువంటి అంటరానితనాన్ని పోగొట్టాలంటే ఒకటి పేదరికం రెండు అంటరానితనం అని చెప్పిన మహనీయుడు.1964 సంవత్సరంలో క్రీస్తు చరిత్ర కేంద్ర సాహితీ అకాడమీ ద్వారా ఆయన పురస్కారం తీసుకోవడం జరిగింది. అదే సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యుడిగా నియమితుడయ్యాడని అన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్ర ప్రజా హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గురజాల అప్పారావు మాట్లాడుతూ ఆయన కవిత్వాలు ద్వారా ఆయన రచనల ద్వారా ప్రజల ను చైతన్య పరుస్తూ ఆయన ఒక మహా కవిగా మనం చెప్పుకోవటం ఎంతో ఆనందంగా ఉందని అని అన్నారు. గుర్రం జాషువా మన పల్నాడు వాస్తవ్యుడైనందుకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. చాకలి ఐలమ్మ సేవా సమితి సభ్యులు వ్యవస్థాపక అధ్యక్షులు మన్నెం పాండురంగారావు మాట్లాడుతూ మన పల్నాడు వాసిఅయిన గుర్రం జాషువా ఈరోజు ఆయన చేసిన రచనలు, కవిత్వాలు ,పద్యాలు జనాలు ఆకర్షించే విధంగా రాయటం ఆయన ప్రత్యేకత. గుర్రం జాషువా 129వ జయంతి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. మాచర్ల నియోజకవర్గం బీసీ సంఘం నాయకురాలు కొరదల జ్యోతి మాట్లాడుతూ గుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా తక్కువ కులంగా భావింపబడ్డ కులంలో జన్మించినందువలన అనేక అవమానాలు దిగమింగుకున్నాడు, అయితే కవిత్వాన్ని ఆయుధంగా చేసుకొని ఈ మూఢాచారాలపై తిరగబడ్డాడు. జాషువా ఛీత్కారాలు అందుకున్న చోటే సత్కారాలు అందుకున్నాడు, ఆయనను మనం మహాకవిగా చెప్పుకోవటం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన మహిళ నాయకురాలు కడియం శారమ్మ, వేల్పుల పిచ్చయ్య, ఖమ్మంపాటి యోహాను మరియు దళిత బహుజన భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి పాల్గొన్నారు.



## 25వ వార్డు లింగాపురం కాలనీ లో పేరుకుపోయిన చెత్త తొలగింపు

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 28, పల్నాడు జిల్లా, మాచర్ల. మాచర్ల పట్టణం లోని 25వ వార్డు లింగాపురం కాలనీ లో పేరుకుపోయిన చెత్తను శనివారం మున్సిపల్ సిబ్బంది తో శుభ్రం చేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో 25వ వార్డు ఇంచార్జ్ దొడ్డా చందు, జనసేన అమరలింగం మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## నామాల గుట్టపై పూజలు నిర్వహించిన మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 28 లక్కిరెడ్డిపల్లి మండలంలోని నామాల గుట్టపై వెలసిన శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,ఆలయంలో,స్వామి విగ్రహానికి పాలాభిషేకం చేసి పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అంబాబత్తిన రెడ్డయ్య, మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్, వైయస్సార్సీపి కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు





## సీపిఐ కార్యాలయంలో జరిగిన విప్లవ ధ్రువతార సర్దార్ భగత్ సింగ్ 117 వ జయంతి కార్యక్రమం

**- అఖిల భారత విద్యార్థి సమాఖ్య** (AISF), **అఖిల భారత యువజన సమాఖ్య** (AIYF) **మరియు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలను వేసి ఘనంగా నివాళులర్పించిన నాయకులు**

జనసముద్రంన్యూస్, సెప్టెంబర్ 28, పల్నాడు జిల్లా, చిలకలూరిపేట. పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో భగత్ సింగ్ 117 వ జయంతి కార్యక్రమాన్ని విద్యార్థి, యువజన, మహిళ, సిపిఐ పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించాయి.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నాగభైరు సుబ్బాయమ్మ, సిపిఐపట్టణ కార్యదర్శి పేలూరు రామారావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు తాళ్లూరి బాబురావు, సిపిఐ నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ, తన్నీరు వెంకటేశ్వర్లు, సుంకర రత్తయ్య, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి మేకపోతుల నాగేశ్వరరావు, ఏఐవైఎఫ్ నియోజకవర్గ నాయకులు కట్టా రాజేష్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు తోట నరసమ్మ, షేక్ జాన్వి తదితర విద్యార్థి ,యువజన, పార్టీ ,మహిళా సంఘాల నేతలు పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మన ఇల్లు -మన గౌరవం అవగాహన సదస్సు నిర్వహణ

సంబేపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్,28
మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టిడిపి యువ నాయకులు శ్రీ డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి
సంబేపల్లి మండలం నారాయణరెడ్డి గారి పల్లి లేఔట్ లోప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా శనివారం చేపట్టిన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమాన్ని గృహ నిర్మాణశాఖ వారి ఆధ్వర్యంలో లబ్దిదారులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది,

ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అసంపూర్తిగా ఉండే ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన గృహములు నిర్మించుకోవాలని డిసెంబర్ 2024 తర్వాత వాటికి బిల్లులు చెల్లించరని అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తిచేయాలని హౌసింగ్ అధికారులు పేర్కొన్నారు అలాగే లబ్ధిదారులు ఇప్పటికే గ్రూప్ లెవెల్ మరియు స్లాబ్ స్థాయి వరకు నిర్మించిన గృహంలో అక్టోబర్ నెలలోపు పూర్తి చేయాలని మరియు బేస్మెంట్ వరకు నిర్మించిన గృహాలను మార్చి2025లోపల పూర్తి చేయాలని వారు అన్నారు

జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి శివయ్య మాట్లాడుతూ ఈ నారాయణరెడ్డి గారి పల్లి లేఔట్ రాష్ట్రంలోనే ఐదవ స్థానంలో ఉందని అలాగే లేఔట్ లో మొత్తం 5668 లబ్దిదారులకు గృహాలు మంజూరవగా ఇందులో 3400 పైచిలుకు ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్నాయన్నారు వీటన్నిటిని మూడు నెలల లోపు పూర్తి చేయాలని డిసెంబర్ 31 తర్వాత మీరు నిర్మించిన వారికి ప్రభుత్వము బిల్లులు చెల్లించధని వారు అన్నారు అలాగే మెటీరియల్స్ కు సిమెంట్ , ఇసుక, కడ్డీలు వీటికి అడ్వాన్స్ ఇస్తామని అలాగే లబ్ధి దారులు మెప్మా తరఫున 50 వేల రూపాయలు ఋణం పొందవచ్చు ఆని అందుకోసం మెప్మా కోఆర్డినేటర్ సహాయంతో పొందవచ్చు అని వారు పేర్కొన్నారు, అనంతరం టిడిపి యువ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన మన ఇల్లు మన గౌరవం





కార్యక్రమం చాలా మంచి కార్యక్రమము అని దీని ద్వారా లబ్ధిదారులు వారికున్న సమస్యలను నాయకులుదృష్టికితీసుకెళ్లిపరిష్కరణదిశగాపరిష్కరించుకునేందుకు వీలుగా ఉంటుందని పేర్కొన్నారు అలాగే లేఅవుట్లో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే మంత్రి గారి చొరవతో వాటి పరిష్కారాన్ని కృషి చేస్తామని అన్నారులబ్ధిదారులు ఎవరైతే అసంపూర్తిగా ఉండే వాటిని పూర్తి చేసి సొంతింటి కల ను సాకారం చేసుకోవాల్ని అన్నారు మీరు అదృష్టవంతులని ఎందుకంటే ఇప్పటికే మీకు తెలుసు రాయుడు కాలనీ ఒకప్పుడు ఎంతో వెనుకబడిందని టౌన్ కి దూరంగా ఉందని అనుకున్నారు కానీ ఇప్పుడు అక్కడ స్థలం కొనాలంటే 40 లక్షల రూపాయల పైచిలుకు అవుతుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు అందుకే సొంతింటి కల అనేది ప్రతి పేదవారికి ఉంటుంది మీరు ఆ కలను వీలైనంత తొందరగా తీర్చుకోవాలని మీకు లెఔట్ లో వసతులు విషయంలో వచ్చే ఆరు నెలల లోపు విద్యుత్ ,త్రాగునీరు మరియు వైద్యము నిత్యం అందుబాటులో విధంగా చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు ,మీకు ఉన్న సమస్యలన్నీ మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి వీటి మీద త్వరలోనే అధికారులు తో మాట్లాడి త్వరితగతిన మీకు పరిష్కారం చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు అలాగే ఎవరైనా మీ సమస్యలను చెప్పండి అని లబ్ధిదారులను వారు కోరగా కొంతమంది లబ్ధిదారులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి దృష్టికి లేఔట్ లో ముఖ్యంగా ఎవరైనా అనారోగ్యం బారిన పడితే రాయచోటికి వెళ్లాలంటే చాలా కష్టంగా ఉందని దానికోసం ఇక్కడ హాస్పిటల్ నిర్మించాలని లబ్ధిదారులు కోరగా వెంటనే స్పందించిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఈ సమస్యను మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి మొదటగా నాలుగు గంటలు డాక్టర్ ఇక్కడ ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది, మరో లబ్ధిదారుడు పట్టాలు ఇచ్చారు గాని అవి రిజిస్ట్రేషన్లు చేయలేదు అందువలన మాకు ప్రభుత్వం ఇచ్చే రెండు లక్షల 30 వేల రూపాయలు సరిపోదు కాబట్టి బ్యాంకులకు లోన్ వెళితే ఎవరు ఇవ్వడంలేదని కాబట్టి మీరు దీన్ని పరిష్కరిస్తే మేము మా ఇల్లు నిర్మించుకుంటామని అంతేగాక ఎక్కువమంది నిర్మాణాలను పూర్తి చేస్తాం అని కొరగా ఈ సమస్యని మంత్రి గారి దృష్టికి తీసుకెల్తాం అన్నారు,అనంతరం ప్రజల దగ్గర నుండి అర్జీలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో శివయ్య,జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి,ఉపాధి హామీ జిల్లా అధికారి, వాసుబాబు. మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ అధికారులు చంద్రశేఖర్, రమణయ్య మెప్మా అధికారులు ప్రజలు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# దేవాలయంలో పూజలు నిర్వహించిన వైసిపి నాయకులు

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 28.పుల్లల చెరువు.
మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి నాయకులు పుల్లల చెరువు లోని ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం పూజలు నిర్వహించారు.తిరుమల లడ్డు ప్రసాదం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు దేవాలయంలో కొబ్బరికాయలు కొట్టి,పూజలు నిర్వహించామని వైసిపి నాయకులు తెలిపారు.తిరుమల లడ్డు ప్రసాదం పవిత్రతపై రాష్ట్ర ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని వారు ఆరోపించారు.
వైసీపీ అధినేత వై ఎస్ జగన్మోహనరెడ్డి తిరుమలకు వస్తే డిక్లరేషన్ ఇవ్వాలనడం చంద్రబాబు కు సంస్కృతికి నిదర్శనమన్నారు.
గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు లేని డిక్లరేషన్ ఇప్పుడేందుకని వారు ప్రశ్నించారు .
జగన్మోహనరెడ్డి,పార్టీ నాయకుల పై అసత్య ప్రచారం చేయడమే చంద్రబాబు పనిగా పెట్టుకున్నారన్నారు.
కులాలు,మతాల పేరుతో ఆ దేవదేవుడైన వెంకటేశ్వర స్వామినిచంద్రబాబురచ్చకీడుస్తున్నాడనివారుఆరోపించారు .తిరుమల వెంకటేశ్వర స్వామిని అడ్డుపెట్టుకొని చంద్రబాబు కుల మతాలతో రాజకీయం చేయడం దుర్మార్గమన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఉడుముల.శ్రీనివాసరెడ్డి,మండల జేసిఎస్ కన్వీనర్దోమకాలు.వెంకటేశ్వర్లు,వైసిపినాయకులుభూమిరెడ్డి.వీరారెడ్డి,కుడుముల.కాశయ్య,కుడుముల.సుందరరావు,కోట్ల.రమణారెడ్డి.లింగంగుంట్ల.ప్రసాద్,కంచర్ల.దినేష్, మహిళా నాయకురాలు వేముల.రమణమ్మ.సోషల్ మీడియా టీం భాస్కర్, గంగవరం సర్పంచి వెంకటరెడ్డి, గంగరాజు, వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎఫెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవ్ ప్రోగ్రాం అవగాహన కార్యక్రమం



జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి
దొనకొండమండలంలోనిభూమనపల్లిగ్రామపంచాయతీ లో ఎఫెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో కె. భారతి. ఎఫెక్ట్ టీం అధ్యక్షతన సేవ్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది అక్టోబర్ 2 తేదీ మహాత్మా గాంధీ 150 జయంతిని పురస్కరించుకొని ప్రధాని మోడీ పిలుపుమేరకు ప్రతి గ్రామం.మండలం.జిల్లాలలో.పారిశుద్ధ్యనికి సంబంధించి రకరకాల కార్యక్రమాలు చేస్తున్నాము గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలి గ్రామ పారిశుద్ధ్యంలో ప్రజలు భాగస్వామ్యులు కావాలి. పరిసరాలు అప శుభ్రత వల్ల వచ్చే వ్యాధులను గురించి కె. భారతి తెలియజేశారు అదే విధంగా ఈ గ్రామంలో వి. సుబ్బయ్య స్కూల్ టీచర్లు. పిల్లలు గ్రామ ప్రజలందరూ కలిసి గ్రామ పారిశుద్ధ్యం యొక్క ప్రాముఖ్యత ప్లాస్టిక్ వాడకం తగ్గించుకోవటం. చెట్లు మొక్కలను ప్రతి ఒక్కరూ పెంచాలి అని ఫ్లెకార్డు ద్వారా స్లోగన్స్ చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె. భారతి. ఎఫెక్ట్ టీం. వి. సుబ్బయ్య. సర్పంచి. కె. మురళి. స్కూల్ హెడ్మాస్టర్. ప్రజలు. విద్యార్థి విద్యార్థినిలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాజన సభ



జనసముద్రం న్యూస్ గాంధారి సెప్టెంబర్ 28
గాంధారి మండలంలో గండిపేట్ వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ సాయిరాం అధ్యక్షతన సహకార సంఘం ఆవరణలో మహాజన సభ నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా చైర్మన్ సాయిరం మాట్లాడుతూ రైతులు తీసుకున్న అప్పులు సకాలంలో చెల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నిర్మించుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు వడ్ల కొనుగోలు కేంద్రాలలో డైరెక్టర్లు అందరూ రైతులకి సహకరించాలని డైరెక్టర్లను కోరారు మరియు వివిధ గ్రామాల నుండి హాజరైన ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మరియు రైతులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# మండల విద్యాశాఖ అధికారికి ఘన సన్మానం



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 28:
మండల విద్యాశాఖ అధికారిగా ఇటీవల పదోన్నతి పొందిన దామాల పుల్లయ్య ని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎఫర్ట్ సంస్థ తరపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ... తన పరిమితులకు అనుగుణంగా మండలంలో ఉన్న పిల్లల యొక్క హక్కులకు భంగం కలగకుండా చేపట్టే కార్యక్రమాలన్నింటికీ తమ శాఖ తరపున ఖచ్చితంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేష్ మాట్లాడుతూ... తమ సంస్థ మండలంలో పనిచేస్తున్న రోజుల నుంచి విద్యాశాఖ తరఫు నుండి పుల్లయ్య అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఇప్పుడు మండల విద్యాశాఖ అధికారిగా పదోన్నతి పొందిన పుల్లయ్య ఆధ్వర్యంలో బోనకల్ మండలం బాలల స్నేహపూర్వక మండలంగా అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కమ్యూనిటీ ఆర్గనైజర్లు కరుణ, అరుణ, నరసమ్మ, గురువమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరుల త్యాగాలు మరువలేనిది- సీఐ ప్రకాష్ గౌడ్



చొప్పదండి(జనసముద్రం న్యూస్):
పోలీస్ అమరుల త్యాగాలు చరిత్రపుటల్లో మరువలేనివని చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్ అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో చొప్పదండి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ అమరుల త్యాగాలు అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులను ప్రశంస పత్రాలను అందజేసి మాట్లాడారు 1959లో చైనా భారత్ సరిహద్దుల్లో జరిగిన కాల్పుల్లో మన భారత దేశ ఆర్మీ జవాన్లు 20 మంది మృతి చెందారని వారి జ్ఞాపకార్థం అప్పటినుండి దేశవ్యాప్తంగా అమరవీరుల వారోత్సవాలను జరుపుకుంటున్నామని అన్నారు పోలీసుల పనితీరు దేశ రక్షణ సమాజంలో పోలీసుల పాత్ర ఏమిటనే విషయము విద్యార్థి దశలో వారికి అర్థం కావాలనే ఆలోచనతో వ్యాసరచన పోటీలను తమ చొప్పదండి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించామని తెలిపారు పోలీసులు 24 గంటలు విధులను నిర్వర్తిస్తారని గుర్తు చేశారు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సాధన కోసం చట్టాన్ని పరిరక్షించడం కోసం పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు పోలీసులు లేని సమాజాన్ని మనము ఊహించుకోలేమని విద్యార్థులకు సూచించారు ప్రతి ఒక విద్యార్థి చట్టాన్ని పరిరక్షించడం కోసం వారి వంతు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు విజేతలకు ప్రశంస పత్రాలను అందజేసి వారిని ప్రత్యేకంగా అభినందించారు విద్యార్థి దశ నుంచే నిర్దేశిత లక్ష్యాలను ఏర్పరచుకొని తల్లిదండ్రుల ఉపాధ్యాయుల కలలను నెరవేర్చాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సై గొల్లపల్లి అనూష ప్రిన్సిపల్ ఎల్ స్వాతి వైస్ ప్రిన్సిపల్ పద్మజ, దీప్తి, మానస,గురుకుల సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడామైదానంలో ఉన్న హైమాస్ట్ లైట్లను పునరుద్ధరించండి

## - కౌన్సిలర్ చేపూరి హేమ సత్యనారాయణ



చొప్పదండి(జనసముద్రం న్యూస్) సెప్టెంబర్ 28:
చొప్పదండి పట్టణ కేంద్రలో ఉన్నటువంటి ఏకైన క్రీడామైదానం అయినటువంటి యూపిఎస్ గ్రౌండ్ లో ఉన్న హైమాస్ట్ లైట్ టవర్ లను పునరుద్ధరించాలని చొప్పదండి మున్సిపల్ కమీషనర్ ను కోరిన పట్టణ 4వ వార్డ్ కౌన్సిలర్ చేపూరి హేమ సత్యనారాయణ. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ పరిధిలో గల ఏకైక క్రీడామైధానం అయిన U.P.S గ్రౌండ్ లో ప్రతినిత్యం ఉదయం మరియు సాయంత్రం వందలాది మంది ప్రజలు వాకింగ్ మరియు వ్యాయామం చేస్తున్నారని, గ్రౌండ్ లో నాలుగు హైమాస్ లైట్ టవర్స్ ఉన్నప్పటికి కేవలం రెండు టవర్స్ మాత్రమే పనిచేస్తుండటం తో పూర్తిగా వెలుతురు లేకపోవడంతో వాకర్స్ ఇబ్బంది పడుతున్నారని, వెంటనే మిగతా వెలగలని టవర్లను సత్వరమే పునరుద్ధరించాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజును కోరడం జరిగిందని ఆమె అన్నారు.

# పౌష్టికాహార వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న దరిశి టిడిపి ఇన్చార్జి డాక్టర్. గొట్టిపాటి లక్ష్మి





జనసముద్రం న్యూస్ దొనకొండ ప్రతినిధి
స్థానిక దొనకొండ మండలంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు వారు ఏర్పాటు చేసిన పౌష్టికాహార వారోత్సవాలలో పాల్గొన్న దర్శి నియోజకవర్గ ఇన్చార్జి గొట్టిపాటి. లక్ష్మి. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పిల్లల ఆరోగ్యానికి పెద్ద పీటవేస్తూ. అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
ఈ లక్ష్యాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రతి బిడ్డకు పౌష్టిక ఆహారం అందేలా అందరూ బాధ్యత వహించవలసిన అవసరం ఎంతైనా ఉందని లక్ష్మి తెలియజేశారు అదేవిధంగా ఏ సంకల్పంతో అయితే భవిష్యత్తు తరాల ఆరోగ్యం కోసం పిల్లలకు పౌష్టికాహారాన్ని అందజేస్తుందో అది సక్రమంగా వారికి అందే విధంగా మనం బాధ్యత తీసుకోవాలన్నారు . పిల్లల తల్లిదండ్రులు చైతన్యంతో ప్రభుత్వం అందజేసే పౌష్టికాహారాన్నిసకాలంలో అందెందుకు సహకరించాలని కోరారు. అధికారులు అప్రమత్తంతో ఉండి సకాలంలో సరైన సమయంలో పిల్లలకు ప్రభుత్వం అందజేసే కోడిగుడ్లు.చిక్కి చెక్క లతోపాటు ఇలా అనేక పౌష్టికాహార వస్తువులను వారికి అందించవలసిన బాధ్యత మనపై ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో. సిడిపిఓ భారతి. ఐటిసి ప్రాజెక్ట్ అధికారులు తదితర అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# కంభంపాడు గ్రామంలో పల్నాడు బి జోన్ (ఎస్.జి.ఎఫ్) క్రీడలు





జనసముద్రంన్యూస్, మాచర్ల రూరల్, సెప్టెంబర్ 28.
మాచర్ల మండలం కంభంపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పల్నాడు బి జోనల్( స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఆటలు పోటీలు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో సరోజినీ దేవి, ఏపీ డి మల్లికార్జునరావు, ఎంఈఓ అల్లి సురేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పంగులూరుఅంజయ్య, బెల్లంకొండ కృష్ణ హాజరయ్యారు. పాఠశాల క్రీడలను ప్రధానోపాధ్యాయురాలు రామిరెడ్డి విజయ కుమారి ,పి ఈ టి కత్తయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సరోజినీ దేవి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం వలన ఆరోగ్యకరంగా ఉంటారు. గెలుపు ఓటములు సహజమే, విజయం సాధించిన వారికి సర్టిఫికెట్లు ఎంతో మేలు చేకూరుస్తాయి. ప్రతి ఒక్క విద్యార్థినీ, విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని అని అన్నారు.